




# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 206 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం | 6 ఏప్రిల్, 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## ఉచిత బస్సుకు వేళాయే !

### ఏపీకి కేంద్రం వరం!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో టీడీపీ అధినేత చంద్రబాబు గత ఏడాది ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైంది.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. దీనిని ప్రారంభించేందుకు ఇప్పటికే రెండు ముహూర్తాలు పెట్టుకున్నా.. అవి సక్సెస్ కాలేదు. అయితే.. ఇప్పుడు తాజాగా.. దీనికి సంబంధించిన కీలక అప్డేట్ తెరమీదికి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం

మిగతా 2

## ఢిల్లీలో ఏపీ సీఐడీ టెన్షన్‌లో వైసీపీ




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ లిక్కర్ స్కాంలో సీఐడీ వేట మొదలైందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఈ స్కాంతో సంబంధం ఉందనే అనుమానాలు ఉన్న నేతలు, అధికారుల ఇళ్లల్లో సీఐడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఏపీ సీఐడీ అధికారులు దిగడం ప్రతిపక్ష వైసీపీకి టెన్షన్ పుట్టిస్తుంది. మాజీ ముఖ్యమంత్రి జగన్ కు అత్యంత సన్నిహితుడు, వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేసేందుకే సీఐడీ అధికారులు ఢిల్లీ వచ్చారంటూ జరుగుతున్న ప్రచారం రాజకీయంగా హీట్ పుట్టిస్తోంది. ఏపీ లిక్కర్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మిథున్ రెడ్డి పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ ను హైకోర్టు

మిగతా 2

## అమెరికా కొంపకు చేటు?



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలన లో అమెరికా ఏటికి ఎదురీదుతోంది. ఆయన తీసుకున్న ఆర్థిక విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు కనిపిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలన లో అమెరికా ఏటికి ఎదురీదుతోంది. ఆయన తీసుకున్న ఆర్థిక విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు కనిపిస్తోంది. పలు ఆర్థిక సంస్థలు వెల్లడించిన నివేదికల ప్రకారం.. ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక అమెరికా స్టాక్ మార్కెట్లు దాదాపు 10 ట్రిలియన్ డాలర్ల భారీ నష్టాన్ని చవిచూశాయి. ఈ నష్టంలో సగం, అంటే 5 ట్రిలియన్ డాలర్ల

మిగతా 2

### రామానాయుడు స్టూడియో మీద

## మరో సీరియస్ స్టెప్




**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** విశాఖలో ఏకైక ఫిల్మ్ స్టూడియోగా రామానాయుడు స్టూడియో ఉంది. ఇది నిర్మాణం జరిగి కూడా రెండు దశాబ్దాలకు పైన అయింది. మొత్తం 34 ఎకరాల భూమిని ఆనాడు ఈ స్టూడియో నిర్మాణానికి ఇచ్చారు అని అంటున్నారు. అయితే అందులో సగం మాత్రమే వినియోగించారు. మిగిలిన దానిని హౌసింగ్ పర్పస్ మీద వెంచర్లు వేయడానికి వైసీపీ అధికారంలో ఉండగా అనుమతులు తెచ్చుకునే ప్రయత్నం జరిగింది. దాని మీద ఆనాడే టీడీపీ పోరాడింది. ఇపుడు ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ క్రమంలో 15.17

మిగతా 2


### నాగబాబు టూర్‌తో

## కూటమిలో చిచ్చు!



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ అయిన నాగబాబు పర్యటన పిఠాపురంలో కూటమి మధ్య చిచ్చు రేపిందా అన్న చర్చ అయితే సాగుతోంది. నాగబాబు ఎమ్మెల్సీ కావడంతోనే రెండు రోజుల టూర్ కి పిఠాపురం వచ్చారు. అయితే నాగబాబు టూర్ లో ఎక్కడా టీడీపీ కనిపించకపోవడంతో పాటు ఇంచార్జి ఎస్వీఎస్ఎన్ వర్మకు ఈ టూర్ లో ఆహ్వానం అందకపోవడంతో సహజంగానే తమ్ముళ్లకు ఆగ్రహం వచ్చింది. అది కాస్తా

మిగతా 2





# జన్మభూమిలా పీ-4

### నాడు గ్రామాల అభివృద్ధి... నేడు పీ4తో పేదలకు అండ

**సమాజంలో ఎదిగిన ప్రతి ఒక్కరూ బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలి**

**సొంత కాళ్లపై నిలబడేలా సాయం చేయాలి**

**ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో చంద్రబాబు**

**సమస్యలు ఏకరువు పెట్టిన పేదలు**

**ఆదుకుంటామన్న పారిశ్రామికవేత్తలు**

**ఓ సామాన్యుడి ఇంటికి చంద్రబాబు**

**స్వయంగా కాఫీ అందజేసిన సీఎం**

*సమాజం మనకు ఎంత ఇచ్చిందో మనం కూడా సమాజానికి అంత అందించాలి. ఎంత శక్తి ఉంటే ఆ మేరకు మనస్ఫూర్తిగా సాయం చేసేందుకు ముందుకు రావాలి. నేను చేపట్టిన ఈ యజ్ఞానికి (పీ4 కార్యక్రమం) సహకరించే వారందరికీ కూటమి ప్రభుత్వం, సమాజం రుణపడి ఉంటుంది. – ముఖ్యమంత్రి చంద్రబాబు*

**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆర్థికంగా ఎదిగిన ప్రతి ఒక్కరూ పేదరిక నిర్మూలనకు చేయూతనందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. గతంలో తాను జన్మభూమి కార్యక్రమం నిర్వహించి విజయం సాధించానని, తన పిలుపుతో పెద్దఎత్తున పారిశ్రామిక వేత్తలు, ప్రముఖులు గ్రామాలను అభివృద్ధి చేశారని అన్నారు. ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలతో

మిగతా 2

### బాబు డ్రీమ్ ప్రాజెక్ట్‌కి రేవంత్

## మోకాలడ్డు ?



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీ ప్రభుత్వానికి ఒక లక్ష్యం ఉంది. తమ మూడు ప్రాంతాలూ సాగు తాగు నీటితో కలకళలాడాలన్నదే ఆ లక్ష్యం. రెండు రాష్ట్రాలు అయిన తరువాత ప్రతీ చిన్న దానికీ వివాదాలే వస్తున్నాయి. ఎవరికీ ఇబ్బంది లేకుండా రెండు రాష్ట్రాలు అన్నదమ్ములుగా అభివృద్ధి చెందాల్సి ఉండగా రాజకీయాలు ఎమోషన్స్ సెంటిమెంట్స్ మధ్యలోకి వస్తున్నాయి. దాంతో అనుకున్న పనులు ఆగి ప్రజలకే నష్టం వస్తుందని అంటున్నారు. ఏపీ ప్రభుత్వానికి ఒక లక్ష్యం ఉంది. తమ మూడు ప్రాంతాలూ సాగు తాగు నీటితో కలకళలాడాలన్నదే ఆ లక్ష్యం. ఏపీ దిగువన ఉన్న రాష్ట్రం. అటు జీవనదులైన క్రిష్ణా, గోదావరి అన్ని రాష్ట్రాలలో పారుతూ చివరికి చేరేది ఏపీలోనే. అంటే లాస్ట్ డెస్టినేషన్ అన్న మాట. అక్కడ

మిగతా 2

### వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్‌చే

## వృద్ధులకు పించన్లు పంపిణీ




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్.కె.వి.టి.డిగ్రీ కళాశాల ఆనందా గార్డెన్స్ లో క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన వృద్ధులకు పించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన దేవరపల్లి రిటైర్డ్ తహసీల్దార్ చెల్లుబోయిన రాజ్యలక్ష్మి దంపతులు, అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్ చైర్మన్ అనసూరి వెంకట శ్రీనివాస్ మరియు పల్లిప్రోలు నాగవేణి (దాత)లను గీసాల

మిగతా 2

### దేశానికి ఎన్నో రకాలుగా సేవలు అందించిన

## డా.బాబు జగ్జీవన్ రామ్ మనందరికీ స్ఫూర్తి



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, భారత తొలి ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు శనివారం కాకినాడ ఇంద్రపాలెం లెడీస్ లయన్స్ క్లబ్ వద్ద జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ కలెక్టర్ షణ్మోహన్, శాసనమండలి సభ్యులు పేరబత్తుల రాజశేఖరం, కాకినాడ పట్టణం, పెద్దాపురం శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, నిమ్మకాయల చిన్నరాజప్ప, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా అధికారులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల ఉన్నతికి బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని సేవలు అందించి మనందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. అందరూ కలిసికట్టుగా సమిష్టిగా ఉండాలని ఎటువంటి సమస్యలు వచ్చిన వాటిని సామరస్యంగా,

మిగతా 2

## సప్పా రచనకు పురస్కారం



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** నాట్య కళారంగంలో రాజమహేంద్రవరానికి అంతర్జాతీయ ఖ్యాతి నందించిన ఋషి తుల్యులు, నాట్యంలోనేగాక, బహు గ్రంథ రచయితగా విఖ్యాతిపొందిన డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ రచించిన "ప్రీ వెడ్డింగ్ షూట్"అనే కథకు ఈ ఏటి ఉత్తమ కథా పురస్కారం లభించింది. నిహారిక

మిగతా 2

## బలభద్రపురంలో హెల్త్ ఎమెర్జెన్సీ ప్రకటించాలి

### గ్రామస్తులందరికీ కాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేయించాలి

### భూముల ధరలు పడిపోతాయని, పిల్లల పెళ్లిలవ్వనే దుష్ప్రచారం తగదు

### ప్రజల ఆరోగ్యం కంటే భూముల ధరలే వైసిపికి ముఖ్యమా? : అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రెస్ మీట్




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** బిక్కవోలు మండలం బలభద్రపురంలో కేన్సర్ కేసులు ఎక్కువ నమోదవుతున్న నేపథ్యంలో హెల్త్ ఎమెర్జెన్సీ ప్రకటించాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు. గ్రామస్తులందరికీ కాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేయించాలన్నారు. బలభద్రపురం ప్రాంతంలో ఉన్న కెపిఆర్ ఫెర్టిలైజర్స్ నుంచి కాలుష్య కారకాల వలన ప్రజలు కాన్సర్ బారిన పడుతున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాన్సర్ కేసుల గురించి అసెంబ్లీలో ప్రస్తావించాల్సి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం మెడికల్ టీములు ఏర్పాటుచేసి ప్రతి ఇంటికి టెస్టులు చేయాలని నిర్ణయించారని, అయితే స్థానిక డిఎమ్

మిగతా 2

### నీతీ నిజాయితీతో పనిచేసిన

## గొప్ప నాయకుడు బత్తిన సుబ్బారావు

### వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్ నివాళి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ప్రజా ప్రతినిధిగా, మంత్రిగా నీతి నిజాయితీతో పనిచేసిన గొప్ప నాయకుడు బత్తిన సుబ్బారావు అని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి

మిగతా 2

## కలెక్టరేట్లో బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు



5

(మొదటిపేజీ తరువాయి)

## ఉచిత బస్సుకు వేళాయే !

నుంచి విద్యుత్ తో నడిచే ఎలక్ట్రిక్ బస్సులు ఏపీకి రానున్నాయి. ఏకంగా.. 750 బస్సులను కేంద్రం ఏపీకి పంపుతోంది. త్వరలోనే ఇవి ఏపీకి చేరుకుంటాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వీటిని సీఎం చంద్రబాబు ప్రారంభించి.. ఆయా జిల్లాలకు పంపించనున్నారు. అయితే.. విద్యుత్ బస్సుల రాకతో మహిళలకు ఇచ్చిన ఫ్రీబస్సు హామీపై మరోసారి చర్చ సాగుతోంది. ప్రస్తుతం కేంద్రం నుంచి వస్తున్న బస్సులను ఉచిత బస్సుల కోసమే వినియోగించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న సాధారణ బస్సులను ఉచితానికి వినియోగిస్తే.. డీజిల్ ఖర్చులు పెరిగిపోతున్నాయి. దీనివల్ల నెల నెల ప్రభుత్వంపై 350 కోట్ల రూపాయలకు పైగానే భారం పెరిగే అవకాశం ఉంది. దీంతో ఇప్పుడు కొత్తగా వస్తున్న విద్యుత్ బస్సులను ఉచిత బస్సులకు కేటాయించే అవకాశం ఉందని అంటున్నారు. దీనివల్ల ఖర్చు తగ్గుతుందన్న అంచనా కూడా ఉంది. ఎలక్ట్రిక్ బస్సుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా.. విద్యుత్ చార్జింగ్ పాయింట్లను సోలార్‌తో ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కేంద్రం అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకాన్ని రాష్ట్రం అందిపుచ్చుకుంది.

## ఢిల్లీలో ఏపీ సీఐడీ

కొట్టివేడయంతో ఆయన అరెస్టుకు మార్గం సుగమమైందని అంటున్నారు. అయితే హైకోర్టు తీర్పుపై ఎంపీ మిథున్ రెడ్డి సుప్రీంకోర్టులో అప్పీలు చేశారు. కానీ, సుప్రీంలో విచారణకు రాకముందే మిథున్ రెడ్డిని అరెస్టు చేయాలని ప్రభుత్వ పెద్దలు ఆదేశించినట్లు జరుగుతున్న ప్రచారం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. ఏపీ లిక్కర్ స్కాంలో సీఐడీ వేట మొదలైందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఈ స్కాంతో సంబంధం ఉందనే అనుమానాలు ఉన్న నేతలు, అధికారుల ఇళ్లల్లో సీఐడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయకపోయినా, అరెస్టు భయంతో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఐటీ సలహాదారు రాజ్ కసిరెడ్డి ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అదే సమయంలో ఈ కేసులో ఆరోపణలు ఉన్న వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అప్రూవర్ గా మారిపోయే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే లిక్కర్ స్కాంలో కర్త, కర్మ, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి అంటూ విజయసాయిరెడ్డి బాంబు పేల్చారు. ఈ నేపథ్యంలో రాజ్ కసిరెడ్డికి సీఐడీ జారీ చేసిన నోటీసులపై ఆయన హైకోర్టుకు వెళ్లడం, ఆ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేయడంతో ఏం జరుగుతుందా? అనే ఉత్కంఠ ఎక్కువవుతోంది. మరోవైపు ఇప్పటివరకు లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి ప్రమేయంపై సీఐడీ ఎలాంటి ప్రకటన చేయకపోయినా, ఆయన ముందస్తు బెయిల్ కోసం కోర్టులను ఆశ్రయించడం కూడా చర్చకు తావిస్తోంది. అరెస్టు భయంతోనే ఆయన చట్టం నుంచి రక్షణ కోరుతున్నట్లు చెబుతున్నారు. ఇక రాష్ట్రంతోపాటు హైదరాబాదులోను పలువురి ఇళ్లల్లో సోదాలు నిర్వహిస్తున్న సీఐడీ, శనివారం ఢిల్లీకి వెళ్లడం హైటెన్షన్ గా మారుతోంది. మిథున్ రెడ్డి అరెస్టు తప్ప, ఢిల్లీలో సీఐడీకి మరే పనీ లేదని అంటున్నారు. అయితే ఇంతవరకు నోటీసు ఇవ్వకుండా మిథున్ రెడ్డిని అరెస్టు చేసే అవకాశం లేదని కూడా లేదని చెబుతున్నారు.

## అమెరికా కొంపకు చేటు?

సంపద కేవలం రెండు రోజుల్లోనే ట్రంప్ వివిధ దేశాలపై టారీఫ్ ల ప్రకటించాక ఆవిరైపోవడం గమనార్హం. ఈ పరిణామాలకు ప్రధాన కారణం ట్రంప్ అనుసరించిన వివాదాస్పదమైన టారిఫ్స్ (దిగుమతి సుంకాలు) విధానమేనని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ విధానాల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యం ముప్పును ఎదుర్కొంటోందని వారు హెచ్చరిస్తున్నారు. ట్రంప్ ప్రభుత్వం అనుసరించిన "అమెరికా ఫస్ట్" విధానంలో భాగంగా పలు దేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై భారీగా సుంకాలు విధించారు. ముఖ్యంగా చైనా నుంచి వచ్చే ఉత్పత్తులపై ట్రంప్ విధించిన టారిఫ్‌లు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక ప్రకంపనలు సృష్టించాయి. ఈ చర్యల వల్ల అమెరికా కంపెనీల ఉత్పత్తి వ్యయం పెరగడంతో పాటు, వినియోగదారులపై అదనపు భారం పడింది. దీంతో స్టాక్ మార్కెట్లలో అనిశ్చితి నెలకొనడంతో మదుపర్లు తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవడం ప్రారంభించారు. ఫలితంగా స్టాక్ సూచీలు ఒక్కసారిగా పతనమయ్యాయి. ట్రంప్ టారిఫ్స్ విధానం కేవలం అమెరికా స్టాక్ మార్కెట్లనే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థను కూడా తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆర్థిక విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దిగుమతి సుంకాల వల్ల వస్తువుల ధరలు పెరగడం ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. ఇది వినియోగదారుల కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది. తద్వారా ఆర్థిక కార్యకలాపాలు మందగిస్తాయి. అంతేకాకుండా ఇతర దేశాలు కూడా అమెరికా ఉత్పత్తులపై ప్రతిగా సుంకాలు విధిస్తే, అది వాణిజ్య యుద్ధానికి దారితీసే అవకాశం ఉంది. ఇప్పటికే చైనా, అమెరికా దిగుమతులపై 34% సుంకం విధించడం ఈ భయాలను నిజం చేసేలా ఉంది. వాణిజ్య యుద్ధం జరిగితే అంతర్జాతీయ వ్యాపారం గణనీయంగా తగ్గిపోతుంది. సరఫరా గొలుసులు దెబ్బతింటాయి, ఉత్పత్తి తగ్గిపోతుంది, నిరుద్యోగం పెరుగుతుంది.

## జన్మభూమిలా పీ-4

తాను ముందుకు సాగుతానని, ఈ క్రమంలోనే పీ4 కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. సమాజంలో ఎదిగిన ప్రతి ఒక్కరూ వారి వారి స్థాయిలను బట్టి ఈ కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని, భవిష్యత్‌లో వారు సొంత కాళ్లపై నిలబడేలా సాయం చేయాలని అన్నారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్ల గ్రామంలో పీ4 కార్యక్రమం కింద ఎంపికైన కుటుంబాలు, పారిశ్రామిక వేత్తలతో చంద్రబాబు సమావేశం నిర్వహించారు. గ్రామంలో మొత్తం 41 బంగారు కుటుంబాలను ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేసే బాధ్యతను ఐదుగురు మార్గదర్శులకు అప్పగించే కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా బంగారు కుటుంబ సభ్యులతో చంద్రబాబు మాట్లాడించారు. తమ సమస్యలను ఏకరువు పెట్టి, సాయం చేయాలని కోరారు. అనంతరం చంద్రబాబు మార్గదర్శులతో మాట్లాడించారు. క్రక్స్ బయోటెక్ అధినేత రవిచంద్ర మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం గర్వంగా ఉందన్నారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న తాను తృప్తిగా ఉన్నానని, బంగారు కుటుంబాలకు సాయం చేస్తే మరింత తృప్తి చెందుతానన్నారు. గ్రీన్‌వే గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత తోటకూర శ్రీనివాసరావు, అంబా కోచ్ బిల్డర్ అధినేత రామకృష్ణ, కేసీపీ, సెంథినీ ప్రతినిధులు సీఎం చంద్రబాబు ఆలోచనలను కొనియాడారు. బంగారు కుటుంబాలకు సాయం అందిస్తామని ప్రకటించారు. కంపెనీల ప్రతినిధులు కొందరికి సాయం అందించేందుకు అంగీకరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు స్పందించారు. సమాజం మనకు ఎంత ఇచ్చిందో మనం కూడా సమాజానికి అంత అందించాలని, మొక్కుబడిగా ఎవరూ సాయం చేయాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం మార్గదర్శులను సీఎం సత్కరించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని పెద్దఎత్తున పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని కోరారు.

**కాఫీలు అందించిన చంద్రబాబు :** పీ4 కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముప్పాళ్లలోని ఒక బంగారు కుటుంబంతో కొద్దిసేపు గడిపారు. కోంద్రు వెంకటేశ్వరరావు అనే వ్యక్తి నివాసానికి వెళ్లి ఆయన సతీమణి వెంకట్రావమ్మ, ఇద్దరు పిల్లలతో మాట్లాడారు. పీ4 ద్వారా ఏ సహాయం చేస్తే బాగుపడతారని వారిని అడిగి తెలుసుకున్నారు. వెంకటేశ్వరరావు తల్లిదండ్రులతో ముచ్చటించారు. వంట గదికి వెళ్లి స్వయంగా కాఫీ పెట్టిన చంద్రబాబు.. వారికి అందజేశారు. వారితో కలిసి ఆయన కూడా కాఫీ తాగారు. ముఖ్యమంత్రి రాకతో వెంకటేశ్వరరావు కుటుంబం సంతోషం వ్యక్తం చేసింది.

**గురుకుల పాఠశాలను సందర్శించిన చంద్రబాబు :**

ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్ల గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిషన్‌ను తిలకించి, తొమ్మిదో తరగతి విద్యార్థినులు వెన్నెల, కార్తీకలతో ముచ్చటించారు. వారిని వెంటబెట్టుకొని తరగతి గదులు, పరిసరాలు, వంటశాల, వసతి గదులు, స్టోర్‌రూమ్‌ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఫొటోలు దిగారు.

**దళితుల సంక్షేమం కోసం :** తన ఆలోచనలు ఎప్పుడూ 30 ఏళ్ల ముందు చూపుతో ఉంటాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. దళితుల్లో 30 ఏళ్ల క్రితం చాలా సమస్యలు ఉండేవన్నారు. దళితుల్లో వర్గీకరణ అవసరమని ఆనాడే గుర్తించామన్నారు. ఎస్సీలను ఏ, బీ, సీ, డీగా వర్గీకరించాలని ఆలోచించానని చెప్పారు. తాను తీసుకున్న నిర్ణయం సరైనదేనని సుప్రీంకోర్టులోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పును ఇచ్చిందన్నారు. తిరిగి తానే సీఎంగా ఉన్నప్పుడు ఆ నిర్ణయాన్ని అమలు చేస్తున్నానని చెప్పారు. దళిత యువకుల కోసం స్టడీ సెంటర్లు, పోటీ పరీక్షలకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. 16.44 లక్షల దళిత కుటుంబాలకు ఉచిత విద్యుత్తును అందజేస్తున్నామన్నారు. 20 లక్షల దళిత కుటుంబాలకు రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా కింద 11.38 లక్షల మంది దళితులకు పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. దళితులకు రూ.862 కోట్ల రుణాలు ఇప్పించామన్నారు.

**మే నుంచి తల్లికి వందనం :** మే నెల నుంచి 'తల్లికివందనం' కింద ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తామన్నారు. రైతులకు అన్నదాత కింద రూ.14 వేలను మూడు విడతలుగా ఇస్తామన్నారు. మత్స్యకారులకు రూ.20 వేలు చొప్పున జీవనోపాధికి ఇస్తామని తెలిపారు. వైసీపీ పాలకులు రూ.10లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిపోయారన్నారు. చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించాలని, సంక్షేమ కార్యక్రమాలకు నిధులను కేటాయించాలని, దీనితోపాటు అమరావతి, పోలవరం నిర్మించాలని చెప్పారు.

## మరో సీరియస్ స్టెప్

ఎకరాల భూములను ఎందుకు వెనక్కి తీసుకోరాదు అంటూ కూటమి ప్రభుత్వం స్టూడియో యాజమాన్యానికి నోటీసులు పంపించింది నిబంధనలకు విరుద్ధంగా హౌసింగ్ లే అవుట్ల కోసం అనుమతులు కోరారని చెబుతున్నారు. ఈ కారణం వల్లనే స్టూడియో భూమిని రద్దు చేస్తూ ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందని కూడా చెబుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం రామానాయుడు భూములను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మీదట విశాఖ జిల్లా కలెక్టర్ తాజాగా నోటీసులు జారీ చేయడంతో విషయం సీరియస్ గానే మారుతోంది. రామానాయుడు స్టూడియో యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నట్లుగా విశాఖ కలెక్టర్ మీడియాకు తెలిపారు. ఈ నోటీసులకు రెండు వారాల లోగా వివరణ ఇవ్వాలని కోరుతామని ఆ మీదట తమ చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. రామానాయుడు స్టూడియోకు ఇచ్చిన 34 ఎకరాలలో 15.17 ఎకరాల స్థలంలో హౌసింగ్ లే అవుట్ కోసం మార్పులు స్టూడియో యాజమాన్యం కోరింది. అయితే అది నిబంధనలకు విరుద్ధమని అందుకే నోటీసులు జారీ చేస్తున్నట్లుగా కలెక్టర్ పేర్కొన్నారు. ఇక చూస్తే కనుక సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎవరికైనా ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన పని కోసం భూమిని కేటాయించి నపుడు దానికి విరుద్ధంగా వారు వ్యవహరిస్తే ఆ భూ కేటాయింపులు రద్దు చేయవచ్చు అని ఉందని చెబుతున్నారు ఆ ప్రకారమే రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పీ సిసోడియా రామానాయుడు స్టూడియో అధినేతలకు నోటీసులు జారీ చేశారు అని చెబుతున్నారు.

## కూటమిలో చిచ్చు!

పిఠాపురంలో నాగబాబుకు టీడీపీ కార్యకర్తల నుండి నిరసన సెగ తగిలేలా చేసింది. నాగబాబు తన రెండో రోజు పర్యటనలో భాగంగా కుమారపురంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అయితే నాగబాబుని వెన్నంటి ఉంటూ జై వర్మ అని టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో నాగబాబు ముందే జనసేన టీడీపీ వర్గాల మధ్య ఆధిపత్య పోరు అయితే సాగింది. నిజానికి చూస్తే కొంతకాలంగా రెండు పార్టీల మధ్య అంత సయోధ్య అయితే లేదు. దీనికి తోడు అన్నట్లుగా చూస్తే చిత్రాడలో గత నెలలో జరిగిన జనసేన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో నాగబాబు ఇండైరెక్ట్ గా వర్మ మీద చేసిన కామెంట్స్ నుంచే చిచ్చు మొదలైంది అని అంటున్నారు. వర్మను పూర్తిగా పక్కన పెట్టే విధంగా జనసేన వ్యవహారం ఉందని టీడీపీ క్యాడర్ అయితే మండుతోంది. నాగబాబు తాజా టూర్ పుండు మీద కారం జల్లినట్టు ఉంది. నిజానికి చూస్తే పిఠాపురం సీటు అన్నది పవన్ కళ్యాణ్ ది ఆయన ఎమ్మెల్యేగా ఉన్నారు. పైగా ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. అలాంటి చోటనే కూటమి పార్టీల మధ్య విభేదాలు ఈ స్థాయిలో ఉండడం అది తారస్థాయిలో చేరడం నిజంగా ఏ విధంగా చూడాలి అన్న చర్చకు వచ్చింది. జనసేన టీడీపీల మధ్య సయోధ్యకు కృషి చేయాల్సిన పరిస్థితి ఉండగా ఇలా మరింతగా చిచ్చు రేగేలా వ్యవహారం సాగడంతో ఏమి జరుగుతోంది అన్నది అంతా ఆలోచిస్తున్నారు. నాగబాబు టూర్ నే టీడీపీ కార్యకర్తలు అడ్డుకోవాలని చూడడం ప్రతిగా జై జనసేన అని నినాదాలు ఇవ్వడంతో పిఠాపురంలో కూటమికి బీటలు వారినట్లే అని అంటున్నారు. వర్మ సైలెంట్ గా ఉన్నా ఆయనలో కూడా అసంతృప్తి ఎక్కువగానే ఉంది అని అంటున్నారు. పై స్థాయిలో చూస్తే కనుక చంద్రబాబు పవన్ ల మధ్యన మంచి సయోధ్య ఉంది. అలాంటి వాతావరణం పిఠాపురంలో ఎందుకు నెలకొల్పలేకపోతున్నారు అన్నదే చర్చకు వస్తోంది. రాను రానూ ఈ విధంగా చేసుకుంటూ పోతే ఇంకా పరిస్థితి దిగజారుతుంది అని అంటున్నారు. మరో వైపు చూస్తే కనుక నాగబాబుపైన టీడీపీ తమ్ముళ్ళు ఆగ్రహంగా ఉన్నారు. వారంతా వర్మను అవమానించడానికే నాగబాబు ఎమ్మెల్సీ కాగానే ఈ టూర్ పెట్టుకున్నారు అని అనుమానిస్తున్నారు. టీడీపీ వల్లనే జనసేన విజయం సాధ్యమైందని ఇపుడు తమ పార్టీనే అవమానిస్తారా అని వారు రగులుతున్నారు. ఇక చూస్తే నాగబాబు స్టేట్ లెవెల్ ఫిగర్. ఆయన మంత్రి అవుతారని టాక్ నడుస్తోంది. అలాంటి ఆయన నియోజకవర్గానికి వచ్చినపుడు అందరికీ కలుపుకుని పోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. అలా కాకుండా టీడీపీని సైడ్ చేస్తున్నారు అన్న భావం వారిలో కలిగేలా ఆయన పర్యటనలు కొనసాగాయని అంటున్నారు.

## బాబు డ్రీమ్ ప్రాజెక్ట్‌కి రేవంత్ మోకాలడ్డు ?

నుంచి సముద్రంలోకి ఈ నీళ్ళు వెళ్ళిపోతాయి వరదలు వస్తే ఆ నీరు కూడా ఎగువ నుండి దిగువకు వదిలేస్తే నష్టం కష్టం ఏపీకే వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద నీటిని ఒడిసి పట్టి కొత్త ప్రాజెక్టులు కట్టుకోవాలన్నది ఏపీ ప్రభుత్వం ఆలోచన. ఇక చూస్తే కనుక గోదావరి నుండి దాదాపు 2,000 టీఎంసీల అడుగులు నీరు సముద్రంలోకి ప్రవహిస్తోంది. అదంతా ఉప్పు నీటి పాలు అవుతోంది. అలా వృధాగా పోతున్న నీటిని ఎంతో కొంత దారి మళ్ళిస్తే కరవు ప్రాంతాలు కూడా సస్యశ్యామలం అవుతాయి. అలా గోదావరి మిగులు జలాలను రాయలసీమ ప్రాంతం కరువుతో బాధపడకుండా నివారించేందుకు ఉపయోగించుకోవాలన్నది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన ఈ విషయాన్ని అసెంబ్లీలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలోనూ ఆయన దీని మీద చర్చించి ఆమోదముద్ర వేశారు. ఏపీ కరువు నిరోధక రాష్ట్రం అనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని సాధించడానికి ముఖ్యమంత్రి మెగా పోలవరం - బనకచెర్ల నదుల అనుసంధాన ప్రాజెక్టును ప్లాన్ చేశారు. దాదాపుగా పదివేల కోట్ల రూపాయల నిధులు ఈ భారీ ప్రాజెక్ట్ కి ఖర్చు అవుతాయి. దాని కోసం ప్రాజెక్టుకు నిధులు సమకూర్చడానికి అన్ని ఆర్థిక అవకాశాలను అన్వేషిస్తున్నారు. ఈ ప్రాజెక్టు గోదావరి నది నుండి కేవలం 200 టీఎంసీల అడుగులు వరద నీటిని లింక్ కెనాల్ ద్వారా బనకచెర్ల హెడ్ రెగ్యులేటర్‌కు బదిలీ చేస్తుంది. అలా కరువు పీడిత రాయలసీమ ప్రాంతంలో నీటి డిమాండ్‌ను తీరుస్తుంది అని ప్రభుత్వం చెబుతోంది. సముద్రంలోకి పోతున్న రెండు వేల టీఎంసీలలో ఇది పదవ వంతు అన్న మాట. ఈ నీటిని మళ్ళించి రాయలసీమకు నీరు ఇస్తామని ప్రభుత్వం ఆలోచన చేస్తూంటే దానిని అడ్డుకుంటామని తెలంగాణా ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న నీటి ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళతామని తాజాగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఏపీ ప్రభుత్వం చేపట్టే రాయలసీమ ఎత్తిపోతల, బనకచర్ల ప్రాజెక్టుల వల్ల తెలంగాణకు నష్టం వాటిల్లుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఖరితో తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు తాగునీటికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీని కంటే ముందు అక్కడ విపక్ష బీఆర్ఎస్ సెంటిమెంట్ ని ఎగదోసి మరీ కాంగ్రెస్ ని జనం ముందు దోషిగా చూపించాలని చూస్తోంది 2020లో భారీ వరదలు గోదావరికి వచ్చాయి. వాటికి సరిపడా నీరు తీసుకున్నాకే దిగువకు గోదావరి వస్తుంది. అలా మిగులు జలాల నుంచి కొత్త ప్రాజెక్టులు కట్టుకుంటామని ఏపీ ప్రభుత్వం ఆలోచన చేస్తూంటే ఇందులో తెలంగాణాకు కానీ మరో ఎగువ రాష్ట్రానికి కానీ నష్టం ఏ మేరకు ఉంటుంది అన్న చర్చ చేస్తున్నారు. నిజంగా నష్టం అనుకుంటే రెండు రాష్ట్రాల ప్రభుత్వాధినేతలు కూర్చుని ఒక సామరస్య పూర్వకమైన పరిష్కారానికి రావాలని కోరుతున్నారు. నీరు అన్నది చాలా ప్రధానం జీవనదులు ఉప్పు నీరులో కలసిపోతే అది ఎవరికీ క్షేమమూ కాదు క్షంతవ్యమూ కాదని అంటున్నారు. చూడాలి మరి బాబు డ్రీమ్ ప్రాజెక్టు బనకచర్ల ఏమవుతుందో.

## వృద్ధులకు పించన్లు పంపిణీ

బాపూజీ వేదిక మీదకు ఆహ్వానించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుంచి నిర్విరామంగా వృద్ధులకు పించన్లు అందించడం గర్వించదగ్గ విషయమని అభివర్ణించారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా 75బీమంది వృద్ధులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున మొత్తం రూ.37,500 పించన్లుగా మరియు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పిట్టల సాయిరాం అనే వ్యక్తికి క్లబ్ తరుపున రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. వృద్ధులకు అల్పాహారాన్ని వెంకటరెడ్డి దంపతులు, మజ్జిగ, పండ్లు బెంగుళూరుకు చెందిన ఆకుల లక్ష్మీ దుర్గా ప్రసన్న అందించారు. ముఖ్య అతిథులుకు క్లబ్ సభ్యులచే చిరు సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో భేరీ రత్నాంబ, మొగల్తూరు దుర్గ, లంకే శ్రీదేవి, రామానాయుడు, కాశీ విశ్వనాథం, శీలం రామకృష్ణ, మావూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అంతా క్లబ్ వ్యవస్థాపకులు పామర్తి గోపాలరావు ఆధ్వర్యంలో జరిగింది.

## డా.బాబు జగ్జీవన్ రామ్ మనందరికీ స్ఫూర్తి

స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవాలి అని కలెక్టర్ సూచించారు. శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ భారతదేశ గర్వించదగ్గ వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. స్వతంత్ర సమర యోధుడిగా ఆయన చేసిన పోరాటం, రాజ్యాంగ అమలులో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి చేసిన సేవలు ఆదర్శనీయమని ఆయన తెలిపారు. కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) మాట్లాడుతూ 45 సంవత్సరాలు పాటు పార్లమెంటులో ఎంపీగా ఉండి సుమారుగా 30 సంవత్సరాల పాటు రాజకీయంగా వివిధ హోదాల్లో పనిచేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం తొలి కార్మిక శాఖ మంత్రిగా, రక్షణ, సమాచార, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయ శాఖల మంత్రిగా, దేశ తొలి ఉపప్రధానిగా అమూల్యమైన సేవలు దేశానికి అందించారని ఆయన అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు కారణంగా దేశానికి అంతటికీ సమృద్ధిగా ఆహారాన్ని అందించడమే కాకుండా ఇతర దేశాలకు మన ఆహార ఉత్పత్తిని ఎగుమతి చేసే విధానానికి పునాది వేసారన్నారు. అదేవిధంగా హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ఎంతోకొంత తోటివారికి సహాయం చేసి ఆయన బాటలో పయనించాలని ఆయన కోరారు. ఆయన నడిచిన బాటలో పయనిస్తూ ఆయనను అనుసరించాలన్నారు. ఆయన చేసిన సంస్కరణలు నేటి తరానికి, ఆదర్శంగా నిలుస్తాయని ఎమ్మెల్యేడా కొండబాబు తెలిపారు. పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలుచేసారన్నారు. ఆయన అందించిన సహాయ, సహకారాలు ఎన్నటికీ మరువ లేమని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీ లను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. బాబు జగజ్జీవన్ రావ్ సేవలను మనం గుర్తు చేసుకుంటూ ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ పనిచేయాలని ఎమ్మెల్యే చిన్న రాజప్ప అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డీఆర్డీఏ పీడి జి.శ్రీనివాసరావు, సంక్షేమ శాఖ ఇన్చార్జి జేడీ ఎస్.శ్రీనివాసురావు, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ జె. సత్యవతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎం.లల్లి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జున, ఐసీడీఎస్ పీడీ కె.విజయ కుమారి వివిధ శాఖల అధికారులు, ప్రజా, ఉద్యమ సంఘాల నాయుకులు, ఇతర ప్రజాప్రతినిధులు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, సాంఘిక సంక్షేమ శాఖ వసితి గృహ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బలభద్రపురంలో హెల్త్ ఎమెర్జెన్సీ

అండ్ హెచ్ ఓ ఇక్కడ కాన్సర్ కేసులు లేవని ప్రకటన ఇచ్చేసారని, బహుశా పిహెచ్ సి లో అంతకుముందున్న కేసుల ఆధారంగా చెప్పి ఉంటారని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. శాస్త్రీయంగా టెస్టులుచేయకుండా ఓరల్ గా చెప్పేశారని అన్నారు. తర్వాత చేసిన టెస్టుల్లో 32కేసులు నమోదయ్యాయని, ఇది జాతీయ సగటు కాన్సర్ పేషంట్లతో పోలిస్తే రెండు రెట్లు ఎక్కువని అన్నారు. అలాగే రంగరాయ మెడికల్ కాలేజీ టీమ్ బలభద్రపురం గ్రామంలో 1295మందికి టెస్టులు చేస్తే,62కేసులు ఉన్నట్లు నిర్ధారించారని, ఇది జాతీయ సగటు కేసుల కంటే ఆరు రెట్లు ఎక్కువని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. అలాంటపుడు గ్రామంలో ఉన్న మొత్తం 10వేలమందికి స్క్రీనింగ్ టెస్టులు చేస్తే మరిన్ని కేసులు వెలుగు చూసే అవకాశం ఉందన్నారు. ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీల నుంచి విడుదలయ్యే కాలుష్యం వలన ప్రజలు అనారోగ్యం పాలవుతుంటే, స్క్రీనింగ్ టెస్టులు జరక్కుండా వైసిపి నాయకులు కుట్రలు చేస్తున్నారని, అయన ఆరోపించారు. ఎక్కువ కేసులు బయట పడితే ఈ ప్రాంతంలో వారికి పెళ్లిళ్లు జరగవని, భూముల ధరలు తగ్గిపోతాయని,ఒక వైద్యుడు అయి ఉండికూడా మాజీ ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం దారుణమని ఆయన వాపోయారు. ప్రజల ఆరోగ్యం కంటే భూముల ధరలు ఎక్కువా అని ఆయన ప్రశ్నించారు. ఎక్కువగా బ్రెస్ట్ కాన్సర్ కేసులు ఉన్నాయని, కూలిపనులు చేసే మహిళలకు బ్రెస్ట్ కేన్సర్ కి గురికావడం బాధాకరమని అన్నారు. బలభద్రపురం లోనే కాకుండా పరిసర గ్రామాల్లో మరో 10వేలమంది జనాభా ఉన్నారని వారికి కూడా టెస్టులు చేస్తే మరిన్ని కేసులు వెలుగుచూసే అవకాశం ఉందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రాంతంలో కేన్సర్ కేసులపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## సప్పా రచనకు పురస్కారం

ఫౌండేషన్ గుంటూరులో శనివారం నిర్వహించిన సభలో పద్మశ్రీ పురస్కార గ్రహీత, ప్రముఖ రచయిత కొనకలూరి ఇనాక్ చేతుల మీదుగా పురస్కారంగా రూ.3 వేల నగదు, జ్ఞాపిక,పండిత శాలువా సప్పా దుర్గాప్రసాద్ అందుకున్నారు. వేదికపై గుదిబండ వెంకటరెడ్డి (హైదరాబాద్), విడదల సాంబశివరావు,కొసరాజు సామ్రాజ్యం,సాహితీ కిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి తదితర ప్రముఖులు ప్రసంగించారు. సప్పా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కథా రచయితగా పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తంచేశారు. సప్పా అభిమానులు దేశ విదేశాల నుంచి అభినందన సందేశాలు అందించడం విశేషం.

## గొప్ప నాయకుడు బత్తిన సుబ్బారావు

మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. బత్తిన సుబ్బారావు వర్ధంతి సందర్భంగా స్థానిక క్వారీ ఏరియాలోని బత్తిన సుబ్బారావు విగ్రహానికి శనివారం ఉదయం ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు, నక్కా శ్రీనగేష్, తిరగాటి దుర్గ తదితరులు కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో భరత్ మాట్లాడుతూ నిజాయితీగా పనిచేసిన బత్తిన సుబ్బారావు అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన ఆశయ సాధనలో ముందడుగు వేద్దామని పిలుపు నిచ్చారు. అస్తవ్యస్తంగా ఉండే క్వారీ ప్రాంతంలో రోడ్డును విస్తరించి పార్లమెంట్ తరహా నిర్మాణంలో డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం పెట్టామని భరత్ గుర్తుచేశారు. రాజస్థాన్ నుంచి ప్రత్యేకంగా రాయిని రప్పించి ఈ నిర్మాణం చేశామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఇక్కడ శుభ్రం చేసి, నిర్వహణ చేపడితే బాగుటుందన్నారు.

**చంద్రబాబు హామీలు ఏమయ్యాయి :** గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రతినెలా ఏదో ఒక కార్యక్రమం ద్వారా ప్రజల చేతిలో డబ్బులు పెట్టేవారని భరత్ గుర్తుచేశారు. మరి ఇప్పటి ప్రభుత్వం ఆలా చేస్తోందా అని ఆయన ప్రశ్నించారు. జగన్ ఇచ్చిన పథకాలన్నీ ఇవ్వడంతో పాటు అదనంగా ఇంకా పథకాలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు ఏ ఒక్క పథకం అమలు చేయడం లేదని భరత్ అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చేలా చేయడానికి వైస్సార్ సిపి ప్రజాపక్షం వహించి పోరాటం చేస్తుందని ఆయన అన్నారుం

# బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల అలంకరించిన ఎస్పీ



**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయం నందు బాబు జగజీవన్ రామ్117వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పి బి కృష్ణారావు బాబు జగజీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి పువ్వులు చల్లి గౌరవ వందనం సమర్పించి స్మృతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి మరియు అడిషనల్ ఎస్పీ ఏవిఆర్ పి బి ప్రసాద్ సిబ్బంది కి బాబు జగజీవన్ రామ్ గొప్పతనం గురించి వివరించి అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు.

# 7వ వార్డు జనసేన కౌన్సిలర్ గండి హారిక దూర దృష్టి




**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం 7వ వార్డు జనసేన కౌన్సిలర్ గండి హారిక దూర దృష్టి, తన వార్డులో కోనసీమ ప్రాంతానికే తలమానికంగా ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం ముందు ఎంతో విలువైన జంక్షన్ రౌండ్ లైట్లను ఏర్పాటు చేసి తన వార్డులో అభివృద్ధి పనులు పరుగులు పెట్టించారు. పట్టణంలో ఎక్కడాలేని విధంగా స్వామివారి ఆలయం ముందు ఈ లైటింగ్ ఫోల్ ను ఏర్పాటు చేసారు. దీనికి సహకారం అందించిన అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కి మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్రమణి కు కౌన్సిలర్ గండి హారికా వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.


విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

ఆదివారం, 6-4-2025
www.viswamvoice.com






## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్
# జయంతి వేడుకలు
## నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ ఇజ్రాయెల్




**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గ్రామంలో బొమ్మి వారి పేటలో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధానమంత్రి మరియు సామాజికవేత్త డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించి స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం అహర్నిశలు పోరాడి తన జీవితంలో 50 సంవత్సరాల పాటు భారత పార్లమెంట్లో సభ్యునిగా ఉంటూ ఎన్నో మంత్రి పదవులు నిర్వహించి జాతి ఉన్నతికి కృషిచేసిన బాబు జగజ్జీవన్ రామ్ కు భారత్ ప్రభుత్వం "భారతరత్న" ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మి ఆనందరావు, బొమ్మి చంటి, బొమ్మి ప్రసాద్, బొమ్మి చినభూషణం, మంద నాగరాజు, బొమ్మి మహేష్, బొమ్మి బాబులు, బొమ్మి రాజేష్, బొమ్మి నాగేంద్రబాబు, బొమ్మి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి
# డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 117 జయంతి



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 117 జయంతి వేడుక కొత్తపేట లో బిజెపి అసెంబ్లీ కో కన్వినర్ కోటిపల్లి దామోదరం ఆధ్వర్యంలో జరిగింది ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు,అణగారిన వర్గాల ఆశాజ్యోతి,బి ఆర్ అంబేద్కర్ సమకాలీనుడు,మొదట కార్మిక శాఖా మంత్రిగా,రక్షణ శాఖా మంత్రిగా,భారత దేశ ఉప ప్రధానిగా సేవలు అందించిన మహనీయుడు జగజ్జీవన్ రామ్ అని పాలూరి కొనియాడారు ఈ కార్యక్రమం లో కె.సుబ్రహ్మణ్యం, భవిడిపాటి లక్ష్మి నారాయణ, పెన్నాడ నారాయణ రావు కుడుపూడి దావీదు,యు ప్రసాద రాజు,అన్యం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి ఎనలేని సేవలు అందించిన ప్రజానాయకుడు
# జగ్జీవన్ రామ్ గుబ్బల మూర్తి



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ అంటరానితనం నిర్మూలన, సమానత్వ హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి స్వాతంత్ర్య సమరయోధుడు భారతదేశానికి ఎనలేని సేవలు అందించిన ప్రజానాయకుడు రవాణాశాఖ, కమ్యూనికేషన్ శాఖ, రైల్వే శాఖ, వ్యవసాయ శాఖ, రక్షణశాఖ కార్మిక శాఖ పలు మంత్రిత్వ శాఖలు నిర్వహించి 30 ఏళ్ళు కేంద్ర మంత్రిగా,50 ఏళ్ళు పార్లమెంట్ సభ్యులు గా అరుదైన రికార్డ్ సాధించి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర వహించిన వ్యక్తి భారత అమూల్య రత్న, భారతదేశ తొలి ఉప ప్రధాని డా? బాబు జగ్జీవన్ రామ్ అంటరానితనం కుల వివక్ష చూపిస్తున్నటువంటి రోజుల్లో తన సమర్ధతతో స్వసక్తితో ఎదిగిన ఉద్యమకారుడు స్వతంత్ర సమరయోధుడు బాబు జగజీవన్ రావ్ జయంతి పురస్కరించుకుని కొత్తపేటలో ఆ మహనీయుని స్మరించుకుంటూ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కముజు శ్రీనివాసరావు గంజా శ్రీనివాసరావు లంక శివ నాగు గుంజా మురళీ.ఉంద్రజవరపు నాగేశ్వరావు(చిన్న) పిప్పర బాబాజీ లంక రమేష్, గుంజ్జా ఆనంద్ నౌంద్రి దనరాజు. ఉందుర్తి మోహన రావు తదతరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్
# 117వ జయంతి వేడుకలు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా శనివారం డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం నడిపూడి నందు బాబు జగజీవన్ రామ్ వెల్ఫేర్ సొసైటీ నందు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ఎస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా అధ్యక్షులు ఈతకోట రాజు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యకులు కొడమంచిలి సాయి, కొల్లు నాగు, తొత్తరముడి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి సందర్భంగా
# వైసిపి నేతల ఘన నివాళి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :**
డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం గడియార స్తంభం సెంటర్లో మాజీ భారత ఉప ప్రధాని రాజకీయ దురంధరుడు దివంగత బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు . బొమ్మి ఇజ్రాయిల్. వైసిపి నాయకులు రెడ్డి సత్య నాగేంద్ర మని. చెల్లుబోయిన శ్రీనివాసరావు. పందిరి శ్రీహరి మట్టపర్తి నాగేంద్ర. సంసానిబుల్లి నానీ. చిట్టూరి పెదబాబు. తోరం గౌతమ్. కట్టుజో సన్నాయి దాసు. శ్రీను. కేత భాను తేజ. విత్తనాల మూర్తి. షేక్ అబ్దుల్ ఖాదర్. షేక్ ఖాజా బాబు. చిక్కాల రవిశంకర్. తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగ్గజీవన్ రామ్ 117 వ జయంతి
# చేకూరి రమేష్ వర్మ బాబు



**కొత్తపేట ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి,పుష్పాలు సమర్పించిన అంబేద్కర్ కోనసీమజిల్లా,కొత్తపేట నియోజకవర్గ ఆత్రేయ పురం గ్రామం లో నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ చేకూరి రమేష్ వర్మ బాబు జగ్జీవన్ రామ్ గురించి పిల్లలకు వివరంగా చెప్పడం జరిగింది అనంతరం మిఠాయిలు పంచి పెట్టరు ఈ కార్యక్రమంలోగ్రామస్తులు పాల్గొన్నారు.

## బాబూ జగజ్జీవన్ రాం 117వ జయంతి
# ఎమ్మెల్యే సత్యానందరావు పూలమాలలు



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన,భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రాం జయంతి సందర్భంగా కొత్తపేటలోని జగజ్జీవన్ రాం విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జగజ్జీవన్ రాం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు,విల్లా మారుతీ, రాజకుమార్ వాడయర్, ధరణాల రామకృష్ణ, బీర ఇస్సాక్, దేవపాటి వెంకటేశ్వర రావు, నల్ల రమణ, పల్లికొండ సుధీర్, ముద్రగడ సుబ్బారావు, బండి రాజు, కముజు శ్రీను కూటమి నాయకులు పాల్గొన్నారు.

## (శనీశ్వర)మందేశ్వర స్వామి వారి దేవస్థానం
# శనివారం తైలాభిషేకములు విరాళాలు



**కొత్తపేట టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం,మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం తైలాభిషేకములు ద్వారా రూ.2,27,930/-లు అన్న ప్రసాదం విరాళాలుగా రూ.31,534 /-లు మొత్తం వెరసి రూ.2.59,464/- ఆదాయం వచ్చింది. నెల్లూరు వాస్తవ్యులు ప్రవీణ్ కుమార్ స్వామి వారి అన్నప్రసాద వితరణకు 5116/- విరాళంగా సమర్పించినారని నల్లం సూర్య చక్రధర రావు,ఉప కమిషనర్ కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

# చిరస్మరణీయమైనవి బాబూ జగజ్జీవన్ రామ్ సేవలు
## రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ :** డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ ఈ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమైనవి అని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్ (దొరబాబు) ఆధ్వర్యంలో మండపేట మాదిగపేట లో నిర్వహించిన దివంగత భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దళితుల ఆరాధ్య దైవం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు పరిచేందుకు జగజ్జీవన్ రామ్ విశేష కృషి చేశారన్నారు. ఆయన సేవలు దళితుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. జగజ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జగజ్జీవన్ రామ్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్థానికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సవరపు సతీష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దూలి జయరాజు మాదిగ, పట్టణ టీడీపీ ప్రెసిడెంట్ ఉంగరాలు రాంబాబు, టీడీపీ నాయకులు చాపల వీరబాబు, పెందుర్తి ప్రదీప్, వల్లూరి ఇందిరా దొరకయ్య, సాల్మన్, గోసాల ప్రసాద్, రాజు, ముమ్మిడివరపు నారాయణ, మోరంపూడి సూరిబాబు, గంధం శ్రీను, మోరంపూడి విజయ్, గుండు తాతరాజు, పెందుర్తి వెంకటేష్, బొమ్ము గంగాధర్ , గోసాల నవీన్ ,బొడ్డపాటి మోషే, దూలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నేతృత్వంలో బాబు జగ్గజీవన్ రామ్ జయంతి వేడుకలు



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ :** వైసిపి నేతృత్వంలో మండపేటలోని కరాచీ సెంటర్ వద్ద గల విగ్రహాల వద్ద భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 8 వ వార్డు కౌన్సిలర్ , విగ్రహాల కమిటీ కన్వీనర్ మందపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మండపేట పుర పాలకసంఘం చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, వైసిపి సీనియర్ నాయకులు, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, పుర పాలక సంఘం కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణలు హాజరయ్యారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చైర్ పర్సన్ దుర్గారాణి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా పేర్కొన్నారు. ఆయన జీవితం స్ఫూర్తిదాయక మన్నారు. వేగుళ్ళ పట్టాభి రామయ్య మాట్లాడుతూ ఆయన రాజకీయ జీవితంలో సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం ఈ రోజు కూడా మార్గదర్శకమని పేర్కొన్నారు. రెడ్డి రాజబాబు మాట్లాడుతూ ఆయన సేవలు దేశ చరిత్రలో ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటాయని వ్యాఖ్యానించారు. మందపల్లి రవికుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నెరవేర్చే దిశగా సమాజం పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టౌన్ వైసిపి ప్రెసిడెంట్ ముమ్మిడివరపు బాపిరాజు, కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్, యారమాటి వెంకన్న బాబు , మాజీ సొసైటీ అధ్యక్షులు పెంకే గంగాధర్, షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీ ఖాన్ బాబా, జొన్నపల్లి సత్తిబాబు, ఎర్రగుంట అయ్యప్ప, మొండి మురళి, దుగ్గిరాల రాంబాబు, పంపాన శ్రీనివాస్, మందపల్లి సంజీవరావు ,మందపల్లి సుధాకర్ రావు, కొల్లి సత్యనారాయణ, మడికి ఆనందరావు, దార్ల అబ్రహం, కొడమంచిలి భాస్కరరావు ,సింధూరపు సత్యనారాయణ ,అయినవిల్లి రవణ, పెందుర్తి సూరిబాబు, సీలి సత్యనారాయణ పాల్గొన్నారు.

## కొత్తపేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్.పి.శ్రీకర్
## భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించి పలు సూచనలు



కొత్తపేట, ఆత్రేయపురం విశ్వం వాయిస్ న్యూస్. కొత్తపేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ పి. శ్రీకర్ ఆలయ కార్యనిర్వహణాధి కారి నల్లం సూర్య చక్రధర రావు మరియు ఆత్రేయపురం మండల రెవెన్యూ ఆఫీసర్ టి ఆర్ రాజేశ్వరరావు పలువూరు అధికారులు శ్రీ స్వామివారి దర్శనం కొరకు వచ్చు భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించి పలు సూచనలు అందజేశారు.

## ఆత్రేయపురం మెర్లపాలెంలో వైభవంగా
# బాబూ జగ్జజీవన్ రామ్ 117వ జయంతి



కొత్తపేట ఆత్రేయపురం ఏప్రిల్ 5.విశ్వం వాయిస్ న్యూస్. దళితుల ఆశాజ్యోతి,సంఘ సంస్కర్త,స్వాత్రంత్ర సమరయోధుడు,భారత మాజీ ఉప ప్రధాని అయిన డా. బాబూ జగ్జజీవన్ రామ్ 117 వ జయంతి అంగరంగ వైభవంగా ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మర రాఘవ ఆధ్వర్యంలో జరిగింది. విశిష్ట అదితిలుగా గంధం యాకోబు మాదిగ-ఎం.ఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి, ముప్పిడి రాజు ఎం.ఎస్పీ మండల అధ్యక్షుడు,కొమ్మర సత్యనారాయణ,సవరపు సత్యనారాయణ,కౌలురి సుందరరావు,గ్రంధి పువ్వు రామరావు,ములగలేటి వెంకన్న,ముఖ్య అదితిలు గా గ్రామ సర్పంచ్ మెర్ల శ్రీరామ చంద్రమూర్తి,టీడీపీ గ్రామ ఉపాధ్యక్షుడు మెర్ల లక్ష్మపతి పాల్గొని జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు.౦


మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

విశ్వవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

# ఎడిటర్ వాయిస్

## వక్ఫ్ బిల్లు వ్యతిరేకించాలి

ప్రతిపక్షాల తీవ్ర ప్రతిఘటనల నడుమ వక్ఫ్ చట్టానికి సమూల సవరణలు చేసే బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందింది. రాజ్యాంగాన్ని, ముస్లిం మైనార్టీల హక్కులను, మత స్వేచ్ఛను ఈ బిల్లు హరిస్తుందని లౌకిక, ప్రజాస్వామ్యవాదులు, ముస్లిం సమాజం వెలిబుచ్చిన అభ్యంతరాలను, ఆందోళనలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బుల్డోజ్ చేసి మరీ బిల్లును ఆమోదింపజేసుకుంది. లోక్‌సభలో, రాజ్యసభలో బుధ, గురువారాల్లో సుదీర్ఘ చర్చకు ప్రభుత్వం అవకాశం కల్పించడం నటన తప్ప సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోడానికి కాదని కేంద్ర మంత్రుల వాలకం చూస్తే అర్థమవుతుంది. బిల్లును ప్రవేశపెడుతూ మైనార్టీల వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలు మరీ జుగుప్సాకరంగా ఉన్నాయి. పార్లమెంట్ సైతం వక్ఫ్ ఆస్తి అయ్యే ప్రమాదం నుంచి రక్షించామని రెచ్చగొట్టారు. వివాదాస్పద వక్ఫ్‌బిల్లు ఆమోదానికి బిజెపి పాత్ర ఎంత ఉందో, మెజార్టీ లేని మోడీ ప్రభుత్వానికి భుజం కాసిన ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలదీ అంతే పాత్ర ఉంది. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లో అధికార కూటమికి నాయకత్వం వహిస్తున్న టిడిపి, జనసేన, బీహార్ అధికార పార్టీ జెడియు సహాయంతోనే మోడీ ప్రభుత్వం మనగలుగుతోంది. ఆ పార్టీలు బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలిపాయి. చట్టం వచ్చాక ముస్లిం హక్కులకు వాటిల్లే అన్యాయాలు, నష్టాలకు బిజెపి పల్లకి మోస్తున్న ఆయా పార్టీలే బాధ్యత వహించాల్సి ఉంటుంది. వక్ఫ్ చట్ట సవరణల బిల్లు మోడీ సర్కారు కేంద్రంలో మూడవ తడవ వచ్చీ రాగానే గతేడాది ఆగస్టులో లోక్‌సభలో ప్రవేశపెట్టింది. విపక్షాలతోపాటు ఎన్‌డిఎలోని కొన్ని పార్టీలు, ఎన్‌డిఎకు సన్నిహితంగా ఉండే పార్టీలు సైతం వ్యతిరేకించాయి. దాంతో బిల్లుపై విస్తృత స్థాయి చర్చల నిమిత్తం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి ప్రభుత్వం అప్పగించింది. జెపిసి నిర్వహించిన సమావేశాలు మొక్కుబడిగానే సాగాయి. బిజెపికే చెందిన జెపిసి ఛైర్మన్ జగదాంబికాపాల్ ప్రతిపక్షాలు, ముస్లిం సంఘాలు, సంస్థల అభిప్రాయాలను సరిగ్గా వినిపించుకోలేదన్న విమర్శలు వచ్చాయి. దాంతో జెపిసి తుది నివేదిక ఏ విధంగా ఉంటుందో తెలిసిపోయింది. కాగా బిల్లులోని పలు అంశాలు ముస్లిం ప్రజల ఆస్తులను కొల్లగొట్టేవిగా ఉన్నాయి. వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 40 రద్దు వలన వక్ఫ్ తన ఆస్తులపై అధికారాన్ని, నియంత్రణను కోల్పోతుంది. సునాయాసంగా వక్ఫ్ ఆస్తులను స్వాధీనపర్చుకొనే కుట్రలెన్నో బిల్లులో కనిపిస్తాయి. రాజ్యాంగంలోని 25,29,30 ఆర్టికల్స్‌కు, ఇతర నిబంధనలకు విరుద్ధమైన బిల్లు అయినందునే సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. హిందూత్వ ఎజెండాలో భాగమే వక్ఫ్ బిల్లనడంలో ఎలాంటి శషభిషలూ అక్కర్లేదు. బిజెపి, సంఘ్ పరివార్‌ల లవ్‌జిహాద్, ఘర్‌వాపసీ, ఏకరూప పౌరస్మృతి, మసీదుల తివిధ్వంసం, మూక దాడులకు కొనసాగింపుగానే వక్ఫ్ బిల్లును చూడాలి. బిల్లులోని కొన్ని సవరణలు మత విద్వేషాలను రాజేసేవిగా ఉన్నాయి. వక్ఫ్ బోర్డులలో ఇతర మతస్తుల నియామకానికి అవకాశం కల్పించే సవరణ మత విభజనకు ఉద్దేశించినదే. వక్ఫ్ స్థలాలపై యాజమాన్యాన్ని నిరూపించుకునే విషయంలో ఐదేళ్లుగా ముస్లిం మతాన్ని ఆచరిస్తున్నట్లు అధీకృతంగా తెలపాలి. ఈ నిబంధన ముస్లింలను వేధింపులకు గురి చేస్తుంది. అచ్చం సిఎఎ చట్టాన్ని తలపిస్తుంది. వక్ఫ్ విద్యా సంస్థలు, ఆస్పత్రులు, వృత్తి పరమైన శిక్షణా సంస్థల అక్రమ స్వాధీనానికి, జప్తునకు వక్ఫ్ బిల్లు తప్ప వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు, అభివృద్ధికి ఎంత మాత్రం కాదు. ఒక పథకం ప్రకారం ముస్లింల ధార్మిక, సామాజిక, సాంస్కృతిక సంస్థలపై దాడి చేస్తుంది. ఒకసారి వక్ఫ్ చేసిన ఆస్తులు వక్ఫ్ ఆస్తులుగానే ఉంటాయి, వాటిని మార్చే అధికారం ఎవ్వరికీ లేదు అని గతంలో సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. సుప్రీం తీర్పునకు భిన్నంగా మోడీ సర్కారు బిల్లు తెచ్చింది. రాజ్యాంగ విరుద్ధంగా ఉన్న బిల్లుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని పలు పార్టీలు, సంఘాలు ప్రకటించాయి. కోర్టు తీర్పు వచ్చే వరకు వేచి చూడకుండా లౌకిక, ప్రజాతంత్ర వాదులు, పార్టీలు బిల్లును ఏకోన్ముఖంగా వ్యతిరేకించాలి. ఉపసంహ రించుకునేలా మోడీ ప్రభుత్వ మెడలు వంచాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ఐఐటిల్లో ఉపాధి అవకాశాలు ఎందుకు తగ్గుతున్నాయి?




దేశంలోని 23 ఐఐటిల్లో క్యాంపస్ సెలక్షన్లు తగ్గడంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తాజా నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటిల్లోనూ ప్లేస్‌మెంట్లు గణనీయంగా తగ్గాయని ఈ నివేదిక తెలిపింది. 2021-22లో 98.54 శాతం ఉన్న ప్లేస్‌మెంట్లు 2023-24 నాటికి 79.88 శాతానికి తగ్గాయి. ఇందులో దేశ రాజధాని ఢిల్లీ ఐఐటి లో 15 శాతం, ఆర్థిక రాజధాని ముంబయిలో 12.72, మద్రాసులో 12.42, కాన్పూర్‌లో 11.15 శాతం మేర తగ్గిపోవడం తీవ్ర ఆందోళనకరమని నివేదిక అభిప్రాయపడింది. ఈ పరిస్థితి కొత్తగా స్థాపించిన ఐఐటిలకే పరిమితం కాలేదని, 2015కు ముందు నుండి వున్న వాటిల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నదని ప్రకటించింది. పరిస్థితిని వివరించిన స్టాండింగ్ కమిటీ ఇది సాధారణమేనంటూ, ఈ క్షీణతను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన శ్రద్ధ పెట్టాలంటూ సూచనలతో సరిపుచ్చింది. దేశంలో అత్యున్నత సాంకేతిక విద్యాలయాలుగా వున్న ఐఐటి, ఎన్ఐటి లలో చదువుకున్న వారికే ఉద్యోగాలు రాకపోతే ఇతర ఇంజనీరింగ్ విద్యార్థుల పరిస్థితి ఏమిటి? ఈ పరిస్థితులకు కారణాలు ఏమిటి? యువతకు ఉపాధి చూపే పరిష్కారాలు ఏమిటని కేంద్ర పాలకులు ఆలోచించడంలేదు. మరోవైపు ఐటి రంగంలో కొత్త కంపెనీలు రావడంలేదని, వున్నవే మూత పడుతున్నాయని సేవా రంగాల రేటింగ్ సంస్థ క్రిసిల్ తాజా నివేదిక ప్రకటించింది. ప్లేస్‌మెంట్లు ఎందుకు లేవు? అంటే ఐటి రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గడం. అవి ఎందుకు తగ్గాయంటే యూరప్, అమెరికాతోపాటు మన దేశ ఆర్థిక వ్యవస్థల సంక్షోభం కారణం. సంక్షోభం ఎందుకు వచ్చిందంటే ప్రజల కొనుగోలు శక్తి తగ్గడం, దీనికి మూలం అత్యధికమంది ఆధారపడిన వ్యవసాయం దివాళా తీయడం. లక్షల మందికి ఉపాధినిచ్చిన ప్రభుత్వరంగాన్ని ప్రైవేటీకరించడం, కొత్త పరిశ్రమలను స్థాపించకపోవడం, దేశీయ చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించకుండా అదానీ, అంబానీలను పెంచి పోషించడం. వీటి ఫలితంగా కోట్లాది యువత నిరుద్యోగంలో కూరుకుపోతుంటే, అతి కొద్దిమంది అత్యంత సంపన్న బిలియనీర్లుగా ఎదుగుతున్నారు. ఈ వాస్తవాలను ప్రజలు గుర్తించకుండా వుండేందుకు మొన్నటి వరకు మహా కుంభమేళా, తాజాగా అమెరికా అధ్యక్షుడు మోడీని పొగిడిన వార్తలతో మీడియా హోరెత్తిస్తున్నది.

**ఇంజనీరింగ్ క్రేజ్ :** 1991 తర్వాత అనుసరించిన ప్రపంచీకరణ విధానాల్లో భాగంగా ఇంజనీరింగ్ విద్యకు కొత్త క్రేజ్ వచ్చింది. ఇంజనీరింగ్ పూర్తయితే చాలు, ఐటి రంగంలో ఉద్యోగం, లక్షల వేతనం గ్యారంటీ అనే ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. దీంతో ఇంజనీరింగ్ కోర్సులో చేరుతున్న విద్యార్థుల్లో అత్యధికమంది కొన్నేళ్ళుగా కంప్యూటర్స్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి విభాగాల్లో చదవడం పెరిగింది. రెండేళ్ళుగా కంప్యూటర్ సైన్స్‌లో 85 శాతం పైగా సీట్లు భర్తీ అవుతుంటే, మెకానికల్‌లో 40-45 శాతం, సివిల్‌లో 25-30 శాతం సీట్లు కూడా భర్తీ కావడంలేదు. సాంకేతిక రంగంలో పరిశోధనలు గణనీయంగా తగ్గాయి. మన రాష్ట్రంలో 2021-22 విద్యా సంవత్సరంలో 87 వేల మంది ఇంజనీరింగ్‌లో చేరితే అందులో 58 శాతం మంది కంప్యూటర్ కోర్సులు చదివారు. దానికి కారణం ఐటి రంగంలో ఉపాధి అవకాశాలతో పాటు, అధిక వేతనాలకు అవకాశాలు వుండడమే. గత రెండు దశాబ్దాలుగా మన దక్షిణాది రాష్ట్రాల్లో ఇంజనీరింగ్ విద్య అనేది ఒక దర్జాగా మారింది. 2022 నాటికి దేశవ్యాప్తంగా 12,47,667 బీటెక్ సీట్లు వుంటే దక్షిణాది రాష్ట్రాల్లోనే 6,74,697 సీట్లు ఉన్నాయి. ఎంసీఏలో 70,065 సీట్లు వుంటే 30,812, ఎంబిఏ, పిజిడిఎం లాంటి మేనేజ్‌మెంట్ కోర్సులకు సంబంధించిన కోర్సుల్లో కూడా ఎక్కువ భాగం దక్షిణాది రాష్ట్రాల్లోనే వున్నాయి. అందులో కూడా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అత్యధిక భాగం వున్నాయి. గత ఐదేళ్ళుగా సంవత్సరానికి సగటున 4 లక్షల మంది విదేశీ విద్యకు వెలుతుంటే అందులో దక్షిణాది రాష్ట్రాల నుండి 2.8 లక్షల మంది ఉన్నారని ఎఐసిటిఇ (అఖిల భారత సాంకేతిక విద్యా మండలి) అధ్యయనంలో తేలింది.


**ఐటి రంగంలో కొలువుల కొరత :** ఐటి లో తమ పిల్లల భవిష్యత్ బాగుటుందనే ఆశతో లక్షల రూపాయలు ఖర్చు చేసి తల్లిదండ్రులు, తీవ్ర ఒత్తిళ్ళతో పిల్లలు కష్టపడుతున్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఆభరణంగా పిలవబడిన ఐటి రంగం మన దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకంగా మారింది. 2004లో ఆరు లక్షల మంది సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు పొందుతుంటే నేడు సుమారు పది లక్షలకు పైగా పెరిగింది. ఈ రంగం నుండి దేశ ఆర్థిక వ్యవస్థకు 1990లో 197 మిలియన్ల ఆదాయం రాగా, 2020 నాటికి 8,000 మిలియన్లకు పెరిగింది. 2025 ఆర్థిక సంవత్సరంలో దేశ జిడిపిలో సేవా రంగం వాటా 55 శాతం వుంటుందని పాలకులు అంచనా వేశారు. అయితే గత మూడు సంవత్సరాల నుండి ఈ రంగం తీవ్ర సవాళ్ళను ఎదుర్కొంటున్నది. ప్రపంచ ఐటి అవుట్ సోర్సింగ్‌లో మన దేశం కీలక స్థానంలో వుందని ఇన్నాళ్ళూ గొప్పగా చెప్పుకున్నాం. మొదట్లో ఐటి రంగం కాల్ సెంటర్లకే పరిమితం అయ్యింది. క్రమంగా ఆరోగ్య సంరక్షణ, విద్య, రియల్ ఎస్టేట్, ప్రొఫెషనల్ సర్వీసులు, ఫైనాన్స్, వినోదం ఇలా అనేక రంగాలకు ఈ సేవలు విస్తరించాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేవలం 6-8 శాతం మాత్రమే ఐటి రంగం వృద్ధి అయ్యే అవకాశం వుందని సేవ రంగాల రేటింగ్ సంస్థ క్రిసిల్ తాజాగా అంచనా వేసింది. గత ఐదు సంవత్సరాల్లో కొత్తగా స్థాపించబడిన ఐటి కంపెనీల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా పార్లమెంట్‌లో ప్రకటించింది.

2020లో 16,338 ఐటి కంపెనీలు వుంటే 2025 నాటికి 2,419 కి అంటే 90 శాతానికి తగ్గడం దేశీయ ఐటి రంగం పట్ల ఆశలతో వున్న కోట్లాది యువతను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నది. తాజాగా లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ఆధారంగా కార్పొరేట్ దిగ్గజాలుగా పిలవబడుతున్న ఇన్ఫోసిస్, విప్రో వంటి కంపెనీలకు కేంద్రంగా వున్న బెంగళూరులో కొత్త ఐటి కంపెనీలు రావడంలేదు. కర్ణాటకలో 2020లో కొత్త ఐటి కంపెనీలు 2,544 స్థాపించగా, 2025 మార్చి నాటికి 212కు, మహారాష్ట్రలో 2,483 నుండి 375కు, తెలంగాణలో 2,077 నుండి 233 తగ్గాయని మంత్రితత్వశాఖ నివేదిక తెలిపింది. ఇది కేవలం కొన్ని రాష్ట్రాలకే పరిమితం కాలేదని, దేశమంతటా ఇదే పరిస్థితి కొనసాగుతున్నదని ప్రకటించింది. కొత్త సంస్థలు రాకపోగా వున్నవి మూత పడడం ఈ రంగాన్ని మరింత కలవరపరస్తున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో 2,300 కంపెనీలు మూతపడ్డాయి. వీటిలో మహారాష్ట్రలో 459, కర్ణాటకలో 440 మూతపడడం ఈ రంగంలో వున్న సంక్షోభానికి పరాకాష్ట. 2023 ఆర్థిక సంవత్సరంలో 2.40 లక్షల మందికి ఐటి రంగం ఉపాధి కల్పించగా, 2024 నాటికి ఇందులో 40 శాతం అంటే లక్ష మందికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించలేకపోయింది. దేశంలోని ఐదు పెద్ద ఐటి కంపెనీల్లో 21,838 మంది ఉద్యోగాలను కోల్పోయినట్లు మంత్రతత్వ శాఖ నివేదిక తెలిపింది. ఐటి ఉద్యోగాలు తగ్గడమంటే దానితో ముడిపడిన ఈ అన్ని రంగాలు కష్టాల్లో వున్నట్లే. అందుకే క్యాంపస్ నియామకాలు తగ్గిపోతున్నాయి. ఎంపికైన వారికి సంవత్సరాలుగా ఉద్యోగాలు ఇవ్వడంలేదు. పనిలో వున్నవారికి వేతనాల పెంపుదల నామమాత్రంగా జరుగుతున్నది. ఇదిలా వుండగా 18 గంటల పనిదినం కావాలని, ఆదివారం శెలవు ఎందుకని ఐటి యాజమాన్యాలు బహిరంగంగానే ప్రకటిస్తున్నాయి. దీంతో ఐటి ఉద్యోగుల్లో ఆందోళన పెరిగింది. ఇటీవల బెంగళూరులో వేలాది టెకీలు రోడ్డు మీదకొచ్చి 'మేము బానిసలం కాదు, మాకు కుటుంబాలు వున్నాయి' అని గర్జించారు.

**ఈ పరిస్థితికి కారణాలు :**

2025లో ప్రపంచ ఆర్థికాభివృద్ధి రేటు 3.2 శాతానికి మించి వుండదని, అభివృద్ధి చెందిన యూరప్ దేశాలతో పాటు, అమెరికా 1 నుండి 1.78 శాతానికి మించి అభివృద్ధి సాధించలేవని ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు అంచనా వేశాయి. 46 దేశాల అభివృద్ధి మరింత కనిష్టంగా వుంది. 2023లో ప్రపంచవ్యాప్తంగా 13 శాతం మంది యువజనులు అంటే 6 కోట్ల 49 లక్షల మంది నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే సంపదలో కార్మికుల వాటా పెద్ద ఎత్తున తగ్గింది. ప్రపంచ జనాభాలో 300 కోట్ల మంది దారిద్ర్యరేఖ కంటే దిగువన జీవిస్తున్నారు. మన దేశంలో వ్యవసాయం, తయారీ రంగాలు గత రెండు దశాబ్దాలుగా సంక్షోభంలో వున్నాయి. నోట్ల రద్దు, కోవిడ్ చిన్న, మధ్యతరహా పరిశ్రమలను తీవ్రంగా దెబ్బతీశాయి. పదకొండు సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి దగ్గర ఈ పరిస్థితులను ఎదుర్కోవడానికి అవసరమైన ఆర్థిక ప్రణాళిక లేదు. మతాన్ని, రాజకీయాలను మిళితం చేసి ప్రజల ఐక్యతను చీల్చి అధికారంలో కొనసాగడం, అధికార బలంతో కార్పొరేట్ శక్తులకు దేశాన్ని దోచిపెట్టడం వారి విధానంగా వుంది. ఈ విధానాలనే మన రాష్ట్రంలో గతంలో జగన్ మోహన్ రెడ్డి, నేడు చంద్రబాబు కూటమి ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. కూటమి నేతలు పి4 పేరుతో దాతల సహాయంతో పేదరికాన్ని నిర్మూలిస్తామని ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉన్నత విద్యావంతులైన యువత వాస్తవాలను గుర్తిస్తారు, దేశాభ్యుదయానికి సరైన బాటలు వేస్తారు.

# మినీ కథ రాజయ్య



అన్నవరం అనే ఊరిలో రాజయ్య అనే రైతు ఉన్నాడు. రాజయ్యది శాంత స్వభావం. అందరూ తనవారే అనుకుని చేతనైనంత సహాయం చేస్తుంటాడు. ఊరి వారందరూ రాజయ్య మంచివాడు అని పొగడుతుంటే రాజయ్య తమ్ముళ్ళకు మాత్రం అతనిపై అసూయ, ద్వేషం పెంచుకున్నారు. ఒకరోజు రాజయ్య పొలంలో నారుకు నీరు అవసరం వచ్చింది. తన బావి మోటారు పనిచేయలేదు. పక్కనే ఉన్న చిన్న తమ్ముని పొలం నుండి ఒక పది నిమిషాలు నీరు తీసుకున్నాడు. ఇది చూసిన తమ్ముళ్లు సమీప రైతులను జమ చేసి, రాజయ్య దొంగ అని నిందించారు. రాజయ్య మౌనం పాటించాడు. కొన్ని నెలల తర్వాత రాజయ్య పెద్ద తమ్ముడు కూలీల ద్వారా రాజయ్య పొలంలోని పంటను కోయించాడు. ఇది అనుకోకుండా జరిగిన తప్పిదమని రాజయ్య గ్రహించాడు. తాము చేసిన తప్పుకు అన్న పెద్ద పంచాయితీ చేసి ప్రతీకారం తీర్చుకుంటాడని తమ్ముళ్లు ఇద్దరూ భయపడ్డారు. రాజయ్య ఇప్పుడు కూడా మౌనం పాటించాడు. సమస్య సమసిపోయింది. అందరూ ఆశ్చర్యపోయారు. 'ఒక సాధారణ విషయాన్ని పెద్ద సమస్యగా మార్చడానికి కుటిల బుద్ధి తోడైతే, అవకాశం ఉన్నప్పటికీ పెద్ద సమస్యను కూడా సాధారణ విషయంలా చేయగలిగింది ఉత్తమ వ్యక్తిత్వం.' అన్నారు రైతులు. అందుకే రాజయ్యను ఊరి వారందరూ మంచివాడు అంటారు. ఆ విషయం అతని తమ్ముళ్ళకు ఎప్పటికీ అర్థంకాక అన్న మీద ద్వేషం పెంచుకోసాగారు.

# చర్మ సమస్యలు పోవాలంటే




వర్షాకాలంలో సహజంగానే అనారోగ్య సమస్యలు ఎక్కువ. వివిధ రకాల ఇన్‌ఫెక్షన్లు, సీజనల్ వ్యాధులు చుట్టుముడుతుంటాయి. మరోవైపు చర్మ సంబంధిత సమస్యలు కూడా ఎక్కువగా ఉంటాయి. వర్షపు నీరు, ఉక్కపోత, చెమట కారణంగా చర్మంపై దద్దుర్లు, దురద ప్రధానంగా కన్పిస్తుంటుంది. అయితే కొన్ని వంటింటి చిట్కాలతో సులభంగానే ఈ సమస్యల్నించి గట్టెక్కవచ్చుంటున్నారు చర్మ వైద్య నిపుణులు.. స్నానానికి ముందు ఒక స్పూన్ బేకింగ్ సోడాలో నిమ్మరసం పిండుకుని మిశ్రమంగా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని స్నానానికి ముందు మొత్తం శరీరానికి మర్దనా చేసి 15-20 నిమిషాలుంచాలి. ఆ తరువాత స్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల దురద సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. ఒక గిన్నెలో వేడి నీళ్లు తీసుకొని అందులో వేపాకులు వేయాలి. ఆ నీళ్లను స్నానం చేసే నీళ్లల్లో కలుపుకుని స్నానం చేయాలి. ఇలా వారానికి 3 సార్లు చేస్తే దురద సమస్యల్నించి గట్టెక్కవచ్చు. చర్మ సంబంధిత సమస్యల్ని దూరం చేసేందుకు కొబ్బరి నూనె అద్భుతమైన ఔషధంగా చెప్పవచ్చు. సీజన్‌తో సంబంధం లేకుండా ఎప్పుడైనా స్నానానికి ముందు కొబ్బరినూనెను శరీరానికి మర్దన చేసుకుంటే చర్మానికి పోషక గుణాలు అందించడమే కాకుండా ఇన్‌ఫెక్షన్ నుంచి దూరం చేస్తుంది.

# పూజల సమయానికి పీరియడ్ వచ్చిందని!



పూజల సమయంలో పీరియడ్ వచ్చిన కారణంగా తప్పు జరిగిపోయిందని ఓ మహిళ మానసికంగా కుంగిపోయి విషం తాగి చికిత్స పొంది కొద్దిరోజులకు మరణించిన ఉదంతం ఉత్తరప్రదేశ్ ఝాన్సీలో జరిగింది. ఉత్తర ప్రదేశ్ ఝాన్సీ జిల్లాలోని పన్నా లాల్ గొల్లా కువాన్ ప్రాంతంలో ప్రియాంషా సోని (36), భర్త ముఖేష్ సోనీ, పిల్లలు జాన్వి, మాన్విలు నివాసముంటున్నారు. అయితే, ప్రియాంషా సోనికి దుర్గాదేవి అంటే అపారమైన భక్తి. ప్రతి ఏడాది ఎంతో ఇష్టంగా నవరాత్రి వేడుకలు జరుపుకునేది. అలాగే, ఈసారి నవరాత్రి వేడుకలు నిర్వహించుకోవాలని అంతా సిద్ధం చేసుకుంది. భర్త ముఖేష్‌తో చెప్పి పూజకు కావాల్సిన సామాగ్రిని ఏర్పాటు చేసుకుంది. మార్చి 30వ తేదీన చైత్ర నవరాత్రి ప్రారంభమైంది. అయితే మొదటి రోజే ప్రియాంషాకి పీరియడ్ వచ్చింది. దీంతో ఆమె నవరాత్రి పూజల్లో పాల్గొనలేకపోయింది. ఏడాదిగా ఆ పూజ కోసమే ఎదురు చూసిన ఆమె.. నాటి నుంచి తీవ్రంగా కుంగిపోయింది. ఇది సహజంగా జరిగేదే అని భర్త ముఖేష్ సర్ది చెప్పేందుకు ప్రయత్నించినప్పటికి ఆమె వినిపించుకోలేకపోయింది. బదులుగా తాను పూజలు చేస్తానని భర్త చెప్పినా వినలేదు. తప్పు జరిగిపోయిందంటూ ఏడుస్తూ ఉండిపోయింది. దీంతో పుట్టింట్లో అయినా ఆమె సంతోషంగా ఉంటుందని భావించి కొన్నాళ్లు ఉండాలని అక్కడ దింపి వచ్చాడు. అయితే.. తల్లిదండ్రులు ఓదార్చినప్పటికీ ఆమె ఆ బాధ నుంచి బయటపడలేకపోయింది. ఈ బాధలోనే చనిపోవాలని విషం తాగింది. వెంటనే కుటుంబసభ్యులు గమనించి, చికిత్స కోసం ఆమెను ఝాన్సీ మెడికల్ కాలేజీకి తరలించారు. పరిస్థితి మెరుగుపడటంతో డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చింది. అయితే, ఇంటికి వచ్చాక ప్రియాంషా ఆరోగ్యం మరోసారి క్షీణించింది. దీంతో ఆమెను జిల్లా ఆస్పత్రికి తరలించగా, అక్కడి చికిత్స పొందుతూ, బుధవారం మరణించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పొటాటో తింటే ఆరోగ్యకరమైనా?!



పొటాటో అంటే ఎవరికిష్టం ఉండదు చెప్పండి. మరీ ముఖ్యంగా చిన్నపిల్లలకి పొటాటోతో చేసిన ఏ వంటకమైనా ఎంతో ఇష్టంగా తింటారు. ఇక పెద్దవాళ్లు కూడా పొటాటో సలాడ్, ఫ్రెంచ్ ఫ్రైస్ ఇలాంటి రకరకాల వంటకాలతో దీన్ని రోజూ తింటూనే ఉంటారు. ఇలా బంగాళదుంపని రోజూ తింటే ఆరోగ్యానికి మంచిదా? కాదా? లేదా ఏవైనా అనారోగ్య సమస్యలు వస్తాయా? అని తెలుసుకోవాలనుందా? దీనికి వైద్యులు ఏం సూచిస్తున్నారంటే%?! పొటాటోలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అలాగే ఐరన్, విటమిన్ సి, విటమిన్ బి6లు కూడా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికెంతో మేలు చేస్తాయి. బంగాళదుంపల్ని నూనెలో డీప్ ఫ్రై చేసుకుని తినడం కన్నా.. వాటిని ఉడకబెట్టుకుని తింటే ఆరోగ్యానికి మంచిదని న్యూట్రీషియన్లు చెబుతున్నారు. నూనెలో వేయించిన పొటాటోని తీసుకుంటే శరీరంలో అనారోగ్యకరమైన కొవ్వు పేరుకుపోయే ప్రమాదం ఉంది. దీంతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. మీకు నీరసంగా ఉన్నప్పుడు ఉడకబెట్టిన బంగాళదుంపల్ని తీసుకుంటే తక్షణమే శక్తి వస్తుంది. ముఖ్యంగా పొటాటో మెదడు, ఎముకల ఆరోగ్యానికి ఎంతోమంచిది. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్న బంగాళదుంపల్ని మధుమేహ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహా మేరకే వాటిని తీసుకోవాలి.

# ఆకుమర్తి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి



**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక మండలం పేరూరులో ఆకుమర్థి రమేష్ అధ్యక్షతన బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమలాపురం నియోజవర్గ శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం పోరాడిన మహానీయుడు అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌలి, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, సర్పంచ్ దాసరి అరుణ మధా పణి వీరెష్ కుమార్ యెమ్ వీ వీ సత్యనారాయణ కుడుపూడి సత్యనారాయణ గ్రామస్తులు జల్లి స్రీను పాల్గొన్నారు.

# కైలాస భూమి అభివృద్ధికి మూడు లక్షలు విరాళం



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండల పరిధిలోని తాళ్ళరేవు లయన్స్ క్లబ్ సిల్వర్ జూబ్లీ వారోత్సవాల్లో భాగంగా చేయుచున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా తాళ్ళరేవు "లయన్స్ కైలాస భూమి "ఆధునీకరణకు డైమండ్ గ్రూప్ సభ్యుడు తాళ్ళరేవు లయన్స్ క్లబ్ పబ్బినీడి వెంకటరత్న కుమార్ మంచి సేవా దాతృత్వంతో అక్షరాల మూడు లక్షల రూపాయల ను లయన్స్ కైలాస భూమి లో ఏర్పాటు చేయు 2 క్రీమేషన్ బీడ్ బెడ్స్ కు వారు ఆర్థిక సహాయం చేశారని లయన్స్ క్లబ్ సభ్యులు బిళ్ళకుర్తి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.దాతలు లయన్స్ కైలాస భూమి అభివృద్ధిలో మీ వంతు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కైలాస భూమి అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించిన దాతను తాళ్ళరేవు లయన్స్ క్లబ్ సభ్యులు మరియు స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బి శ్రీనివాసరెడ్డి, తాళ్ళరేవు మండల లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





## వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి
# వార్షిక కళ్యాణ మహోత్సవము



శ్రీ స్వామివారి మాడ వీధులను పర్యవేక్షిస్తున్న ఆలయ కార్యనిర్వహణధికారి వారు

**కొత్తపేట ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఈ నెల7 వ తేదీన ధ్వజారోహణ కార్యక్రమం,8 వ తేదీన రథోత్సవం స్వామి వారి కళ్యాణం మహోత్సవం జరుగుతుందని తెలిపారు.9 వ తేదీన పొన్న వాహన సేవ,10 వ తేదీన సదస్యం,మహాదాశీర్వచనము,11వ తేదీన తెప్పోత్సవం,12 వ తేదీన చక్రస్నానం,13 వ తేదీన శ్రీ పుష్పోత్సవం కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు.అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి కళ్యాణ మహోత్సవానికి హాజరవుతారని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నాము అన్నారు.

## కోనసీమ తిరుపతి వాడపల్లి
# వెంకటేశ్వర స్వామి వారి ఆదాయం



**కొత్తపేట ఆత్రేయపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** శనివారం శ్రీ స్వామి వారి సన్నిధిలో ఆదాయ వివరములు ప్రత్యేక దర్శనం (50/-)టిక్కెట్లు15078 విశిష్ట దర్శనం (200/-)టిక్కెట్లు 5597 వేదాసిర్వచనం (1,116/-)టిక్కెట్లు1131 తులాభారం టిక్కెట్లు 4 కళ్యాణ కట్ట టిక్కెట్లు 476 లడ్డు ప్రసాదం విక్రయిం 37388 పులిహోర ప్రసాదం విక్రయిం 19120 నిత్య అన్నదాన కార్యక్రమం నిమిత్తం 1,36,548/-లు శాశ్వత అన్నదాన కార్యక్రమం నిమిత్తం 1,81,504/-లు ఇతర విరాళం ద్వారా 4,630/-లు లడ్డూ కవర్లు విక్రయిం ద్వారా 1,455/-శ్రీ స్వామి వారి ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన రుసుము 7,53,900/-లు విశిష్ట దర్శనం ద్వారా వచ్చిన రుసుము 11,19,400/-లు వేదాసిర్వచనం ద్వారా వచ్చిన రుసుము 12,62,196/-లు తులాభారం టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 200/- కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 19,040/- లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 5,60,820/- పులిహోర ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 1,91,200/-ఆన్లైన్ ద్వారా ఆదాయం 1,33,411/-మొత్తం రుసుము రూ: 43,64,304/- ఆదాయం వచ్చిందని ఆలయ డిప్యూటీ అధికారి, కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

## బాబు జగజీవన్ రామ్117 వ జయంతి వేడుకలు
# డిఎస్పీ ఎస్ మురళి మోహన్



**కొత్తపేట సబ్ డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు బాబు జగజీవన్ రామ్ 117 వ జయంతిని పురస్కరించుకొని కొత్తపేట పోలీస్ సబ్ డివిజనల్ ఆఫీస్ (డిఎస్పీ ఆఫీస్) లో బాబు జగజ్జీవన్ రావ్ చిత్రపటానికి డిఎస్పీ ఎస్ మురళి మోహన్ సిబ్బంది పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.

# బాబూ జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** సమ సమాజ స్థాపన ధ్యేయంగా బ్రతికి ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన, స్వాతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్117వ జయంతి వేడుకలు మండల కేంద్రమైన రాయవరంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ చందమళ్ళ రామకృష్ణ పాల్గొన్నారు, తొలుత బాబూ జగజ్జీవన్ రామ్ , డా!!బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జగజ్జీవన్ రామ్ చేసిన సేవలను వివరించి, చిన్నారులకు స్వీట్స్ పంచి పెట్టారు,ఈ కార్యక్రమంలో లంక చందు, చంద్రమళ్ళ సంజయ్ రాజు, చంద్రమళ్ళ వీరన్న, చంద్రమళ్ళ సునీల్, కందుకూరి గంగరాజు, మచ్చా సూర్యారావు, ఉందుర్తి శేఖర్, పలివెల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# బిల్లు వల్ల ముస్లింలకు ఎలాంటి నష్టం వాటిల్లదు : చంద్రబాబు హామీ

**టీడీపీ మైనార్టీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ :** వక్ఫ్ బోర్డు బిల్లు వల్ల రాష్ట్రం లో ముస్లిం సమాజానికి ఎటువంటి నష్టం జరగదని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ పేర్కొన్నారు. మండపేట టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సల్మాన్ హుస్సేన్ మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వక్ఫ్ బిల్లు సవరణ సాధించినందుకు ప్రతిపాదనను పార్లమెంట్లో వక్ఫ్ బిల్లు సవరణ చట్టం ఆమోదించినందుకు ఎన్డీఏ ప్రభుత్వానికి, ధన్యవాదాలు తెలిపారు.యూజర్ ద్వారా వక్ఫ్- పునరాలోచన కాదు దీని అర్థంఇప్పటికే వక్ఫ్ బై యూజర్ గా నమోదు చేయబడిన వక్ఫ్ ఆస్తుల కేసులు తిరిగి తెరవబడవన్నారు. వాటికి వక్ఫ్ డీడ్ లేకపోయినా ఆస్తులుగానే ఉంటాయన్నారు. యూజర్ కలెక్టర్ తుది అధికారం కాదన్నారు.డిజిటల్ గా పత్రాలను సమర్పించడానికి ఆరు నెలల గడువు పొడిగింపు ఇచ్చారన్నారు. హిందూ దేవాలయాల విషయంలో వేరే మతస్తుల ప్రమేయాన్ని ఎలా అయితే ఒప్పుకోరో.. ముస్లింలు వాళ్ల మతవ్యవహారంలో ముస్లిమేతరుల ప్రమేయాన్ని ఒప్పుకోరన్నారు. ఈ విషయంపై తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి దీని మీద గట్టిగా %జూ%పోరాడుతుందన్నారు. సవరణలు వక్ఫ్ బిల్లులో సవరించడం జరిగిందన్నారు. రాజ్యసభలో ఓటింగ్ లో జగన్మోహన్ రెడ్డి పార్టీ పార్లమెంట్లో ఒకలాగా రాజ్యసభలో ఒకలాగా కుయుక్తి రాజకీయాలు చేయించి ముస్లిం ల పరిరక్షణతో ఆటలాడాడన్నారు. గతంలో కాంగ్రెస్, వైసీపీ పార్టీలు ముస్లింలను ఓటు బ్యాంకుగా చూశారని ఎద్దేవా చేసారు. గద్దెనెక్కిన తర్వాత ముస్లిం సమాజాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.గతంలో వక్ఫ్ చట్టం ద్వారా ముస్లింలలో ధనికులే తప్ప పేద ముస్లింలకు ఒరిగిందేమీ లేదన్నారు. తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ముస్లిం సమాజం రోడ్డు మీదకు వచ్చి మోసపోయారన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించమని ముస్లిం సమాజాన్ని కోరారు. ఆనాటి నందమూరి తారక రామారావు దగ్గర నుండి ఈనాటి నారా చంద్రబాబునాయుడు వరకు ముస్లిం సమాజం అభివృద్ధికి దోహదపడిన పార్టీ తెలుగుదేశం పార్టీ ఒక్కటే అన్నారు.వక్ఫ్ చట్టం ద్వారా వక్ఫ్ ఆదాయంతో ముస్లిం పేద యువతకు నైపుణ్య కేంద్రాల అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. చిరు వ్యాపారాలు చేసుకునే వారికి సబ్సిడీ లోన్లు ద్వారా ఆర్థిక తోడ్పాటు దక్కుతుందని పేర్కొన్నారు. డిజిటల్, లిటరసీ తదితర వృత్తి నైపుణ్యాల ద్వారా ఉద్యోగాలు వస్తాయని స్పష్టం చేశారు.వక్ఫ్ ఆదాయంతో పేద ముస్లింలకు నాణ్యమైన వైద్యం అందుతుందన్నారు.

వెనుకబడిన ప్రాంతాల్లో ఆసుపత్రులు నిర్మించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.పేద ముస్లిం పిల్లలకు విద్యా, వైద్యం, ఉద్యోగం అన్ని ఈ చట్టం ద్వారా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గత జగన్ రెడ్డి పాలనలో దుల్హన్ పథకం, రంజాన్ తోఫా, మైనార్టీ కార్పొరేషన్ నిర్వీర్యం చేసి ముస్లిం సమాజానికి తీరని ద్రోహం చేశాడని విమర్శించారు. మైనార్టీలు ఆత్మహత్యలు చేసుకునే విధంగా రాక్షస పాలన చేశాడని, జగన్ రెడ్డి మాటలు నమ్మి మైనార్టీలు అన్ని విధాలా మోసపోయారన్నారు. చంద్రబాబు హయాంలో పేద ముస్లింలకు దుల్హన్ పథకం, రంజాన్ తోఫా ఇచ్చి కుటుంబాలలో ఆనందం నింపారని, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా పేద ముస్లింలకు ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. ముస్లిం మైనార్టీ పేదలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారని, తద్వారా వారి కుటుంబాలలో ఆదాయం పెరిగి వారి జీవనోపాధికి చేయూత లభించిందన్నారు. ముస్లిం సమాజం ఇప్పటికైనా దగాకోరుల మాటలు నమ్మవద్దని హితవు పలికారు. చంద్రబాబు ముస్లింల అభివృద్ధికి ఎప్పుడూ కట్టుబడి ఉంటారన్నారు.వక్ఫ్ బిల్లు వల్ల ఇప్పటికైనా ముస్లిం సమాజానికి ఏదైనా అపోహలు ఉంటే ఈ ఆంధ్ర రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో ఎలాంటి నష్టం జరగదని చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు.

## కలెక్టరేట్లో సాంఘిక, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా
# బాబు జగజ్జివన్ రామ్ 117వ జయంతి వేడుకలు



**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ :** దళితుల అశాజ్యోతిగా, అణగారిన వర్గాల అభ్యు దయం, హక్కులు, అంట రాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయాలను జీవి తాన్ని నేటి యువత ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగా లని జిల్లా జాయిం ట్ కలెక్టర్ టి.నిషా%శీ%తి పిలుపునిచ్చారు శనివారం స్థానిక కలెక్టరేట్ నందు బాబు జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం చారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ బాబు జగజీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు అలంకరించి పుష్పగుచ్చా లతో ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అణగారిన వర్గాలకు సమానత్వం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి స్వర్గీయ బాబూ జగజ్జీవన్ రామ్ జయంతిని పురష్క రించుకొని సమతా దివస్ వేడుకలు నిర్వహించామ న్నారు ఆనాటి సమాజం లోని ప్రజలు అందరి సమానత్వం కోసం నిరంతరం ఆయన శ్రమించారని సమకాలీన వ్యవస్థలో సమూలమైన మార్పుల కోసం, అణగారిన వర్గాల పట్ల వేళ్లూనుకొని ఉన్న వివక్షతను రూపు మాపేందుకు కృషి చేసిన మహనీయుడన్నారు. నేటి యువత ఆయన ఆశయా లను ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని మానవతా విలు వలను పెంపొందించుకొని ఉన్నతమైన జీవనాన్ని గడపాలన్నారు దేశ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. విద్య యొక్క ప్రాధాన్య తను సమాజానికి తెలియజేసి, విద్య ద్వారానే సమాజం గణనీయంగా అభివృద్ధి చెందుతుందని మహాత్మా జ్యోతి రావు పూలే పేర్కొనగా, నాటి సమాజం లోని అన్ని వర్గాల ప్రజలకు సమాన త్వాన్ని అందించడం కోసం పోరాటాలు నిర్వహించిన మహనీ యుడు బాబూ జగజ్జీవన్ రామ్ అన్నారు. దేశ చరిత్రలో గుర్తింపు పొం దిన నేతని, 27 ఏళ్లకే శాసనమం డలి సభ్యుని గా ఎన్నికై రికార్డు సృష్టిం చిన ప్రజా నాయకుడని స్వాతంత్ర సమరయోధు డని పొలిటికల్ కింగ్ మేకర్ అని రాజకీయా లలో రాణించి అధికారం కోసం కాకుండా ప్రజా శ్రేయస్సు కోసమే పని చేసిన మహోన్నత వ్యక్తిత్వం ఆయన సొంత మన్నారు. ఎనిమిది సార్లు పార్లమెంట్ సభ్యుడిగా వరుసగా ఎంపికయ్యారని ఏక ధాటిగా సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా ఉప ప్రధానిగా ఆయన ఎన్నో సేవలు అందించి ప్రగతిశీలిగా ప్రత్యేకత చాటారన్నారు మొదటి శ్రేణి పార్లమెంటే రియన్గా నిలిచారన్నారు చిన్నత నం నుంచే చురుకైన వ్యక్తిగా ప్రత్యేక గుర్తింపు ను పొందిన జగజ్జీవన్ ఎక్కువ కాలం రాజకీ యాలు నిర్వ హించిన ప్రజానేతగా పేరు ప్రఖ్యా తులు పొందారన్నారు డిఆర్ఓ రాజకుమారి మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం, వారి పట్ల ఆనాటి సమా జంలో ఉన్న వివక్షను నిర్మూలిం చేందు కు పోరాడిన మహనీయుడు జగజ్జీవన్ రామ్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయా లన్నారు. దివంగత మాజీ ప్రధాని జగజ్జీవన్ రామ్ తన నలభై ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో 30 సంవత్సరాల పాటు కేంద్రంలో వివిధ హోదా దాలలో, పలుశాఖల్లో మంత్రిగా పని చేశారని, ఆ సమయంలో ఆయన ఏ పదవి చేపట్టినా కూడా ఉన్నతమైన ఆశయంతో పనిచేసి తన పదవులకే వన్నె తెచ్చారన్నారు. కార్మిక మంత్రిగా కార్మికులకు ప్రత్యేక చట్టాలు, వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవం, రక్షణ మంత్రిగా దేశ సార్వ భౌమత్వాన్ని, సమగ్రతను కాపాడటంలో ఎంతగానో కృషి చేశారని కొనియా డారు. సమాజ సేవతో పాటుగా సామాజిక న్యాయం కోసం పరితపించిన మహా మనిషి అన్నారు. అంతే కాకుండా ఇండియా - పాక్ యుద్ధ కాలంలో తనకు గల విలక్షణమైన ప్రజ్ఞా పాటవాల ద్వారా భారతావని ఆనాటి యుద్ధంలో విజయం సాధించడం జరిగిందని, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రావు దేశ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించి దేశ రాజకీయాలలో సుస్థిర స్థానం పొందారని ఆహార కొరతను తీర్చడానికి హరి త విప్లవం కార్యక్రమాన్ని సఫలీకృతం చేశారన్నా రు. దళిత నేత జంగా బాబురావు ప్రసంగిస్తూ ఆయన చూపిన బాటలోనే నేటి యువతరం నడవాలని తద్వారా నిర్దేశించు కున్న లక్ష్యాలను సులువుగా సాధించ వచ్చునన్నారు. కార్మిక, కర్షక, పీడిత ప్రజల సంక్షేమం, అభివృ ద్ధి కోసం జగజ్జీవన్ రామ్ ఎంతగానో కృషి చేశార న్నారు ఆ రోజుల్లో సంస్క రణలకు మూల కార కుడు మహాత్మా జ్యోతి రావు పూలే అయితే, సమానత్వం కోసం, న్యాయం కోసం నిరం తరం శ్రమించిన వ్యక్తి జగజ్జీవన్ రామ్ అన్నారు. దేశ స్వాతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపె రగని సమరం సాగించిన రాజకీయ సామాజిక విప్లవయోధుడని కొని యాడారు. మరొక నేత సి రామారావు ప్రసంగిస్తూ బాబు జగజ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధు డని సంఘసంస్కర్తగా రాజకీయ వర్గ బీహార్లో వెనుకబడిన వర్గాల నుంచి వచ్చారన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా, క్యాబినెట్ మంత్రిగా ప్రపంచ రికార్డు సాధిం చారన్నారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో జగజ్జీవన్రామ్ ఉత్సా హంగా పాల్గొనేవారన్నా రు. స్వాతంత్రం వచ్చిన తరువాత దేశానికి తొలి కార్మికమంత్రిగా ఎన్నో సంస్కరణలు తెచ్చార న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే వి వి ఆర్ రాజు ఎల్ డి ఎం కేశవ వర్మ డి ఎం అండ్ హెచ్ ఓ ఎం దుర్గా రావు దొర, డిటిఓ రామనాథం జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరిశేషు, కలెక్టరేట్ ఏవో కె కాశీ విశ్వేశ్వరరావు ఎస్ డి సి కృష్ణమూర్తి జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి నరసింహారావు, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ వసతి గృహ సంక్షేమ అధికారులు కలెక్టరేట్ సిబ్బంది, వసతి గృహ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇళ్ల మధ్యలో బ్రాందీ షాపు వద్దంటే వినరే
## మద్యం షాప్ తక్షణం తొలగించాలి
## మహిళలకు చైర్ పర్సన్ రాణి మద్దతు... దీక్ష శిబిరం సందర్శన



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ :** మండపేట సప్తగిరి థియేటర్ వద్ద మద్యం దుకాణం ఏర్పాటు చేయడానికి సిద్ధం అవుతున్న యాజమాన్యానికి తక్షణం తొలగించాలని మండ పేట పుర పాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి డిమాండ్ చేశారు. దీక్ష శిబిరంను ఆమె శనివారం సంద ర్శించారు. ఆందోళన చేస్తున్న 3 వార్డుల మహిళలకు చైర్ పర్సన్,ల మరియు కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ సైతం తన మద్దతు తెలుపుతూ అండగా ఉంటామని చెప్పారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి మాట్లాడుతూ విద్యాలయాలు, దేవాలయాలు, నివాస ప్రాంతంలో షాప్ ఏవిధంగా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ఇక్కడ షాప్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఏర్పాటు చేయకూడదని హెచ్చరించారు. విద్యార్థులు మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారని ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. రెడ్డి రాధాకృష్ణ మాట్లాడుతూ పట్టణంలో అక్రమంగా చిన్న మెట్లు కడితేనే మునిసిపల్ అధికారులు నానా హంగామా చేస్తారని అటువంటిది పెద్ద షెడ్డు ఎలాంటి ప్లాన్ లేకుండా నిర్మిస్తుంటే ఎందుకు అడ్డుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వారి షాప్ అని ఎవరైనా రాజకీయ నేతలు వెనకేసుకొస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. మునిసిపల్ కౌన్సిల్ సమావేశం లో షాప్ అంశాన్ని 29 వ వార్డు కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్ లేవనెత్తారని పేర్కొన్నారు. సమావేశం లో వున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, చైర్ పర్సన్ తో సహా కౌన్సిల్ మెంబర్లు మహిళలకు మద్దతు గా నిలుస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. గతంలో ఊరు మధ్యలో మద్యం దుకాణం లు వుండేవాన్నారు. 2019 లో తాను కౌన్సిల్ లో తీర్మానం చేయించానని పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి అధికారం లో వచ్చిన తర్వాత షాప్ లన్నీ ఊరికి దూరంగా ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.ఇపుడు కూటమి అధికారం లో తిరిగి ఊరిలో షాపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చైర్ పర్సన్ రాణి కలెక్టర్ , ఎక్సైజ్ కమిషనర్, డి సి లకు దీనిపై లేఖలు రాశారన్నారు. 98 శాతం వరకు ఇక్కడ షాప్ ఏర్పాటు కాదని ధీమా వ్యక్తం చేశారు. 15 రోజులు పాటు ఆందోళన చేస్తున్న మహిళలకు అభినందలు తెలిపారు. వీరి స్ఫూర్తి కొనసాగిస్తూ మిగతా ప్రాంతాల్లో మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జంగమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మీగడ శ్రీనివాస్, 27,28,29 వార్డుల కౌన్సిలర్ లు నీలం దుర్గ, మెండి భవాని మురళి, పిల్లి శ్రీనివాస్, నియోజకవర్గం వైసిపి ఐటి విభాగం అధ్యక్షులు యరమాటి వెంకన్నబాబు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఇర్రిపాక గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో నిర్మించిన సీసీ రోడ్డు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గం ఇర్రిపాక గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా ఆర్ అండ్ బీ రోడ్డు వద్ద ఉన్న ఎస్సీ కాలనీ నుంచి శివాలయం వరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ఇతర పనులను శనివారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్తు మాజీ చైర్మన్ చేతుల నవీన్ కుమార్ ఇతర ప్రజాప్రతినితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఇర్రిపాక గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో కంబాల సూర్యనారాయణ నిర్మించుకున్న మినీ



గోకులంను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్షణ్మోహన్ లబ్ధిదారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న శివకేసవుల దేవాలయాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే జ్యోతిల నెహ్రూ దేవాలయ విశిష్టతను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు వివరించారు. కార్యక్రమంలో జగ్గంపేట మండలం తహసిల్దార్ జేవిఆర్ రమేష్, ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఈఈ జీ. మల్లికార్జున, డీఈ ఉమాశంకర్ ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### యానాం లో పాస్టర్ ప్రవీణ్ పగడాల
# ఆకస్మిక మృతికి శాంతి ర్యాలీ




**యానాం, తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్రపాలిత ప్రాంతం యానాంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల ఆకస్మిక మృతికి క్రైస్తవ సంఘాలు మరియు క్రైస్తవ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిరసన శాంతి ర్యాలీ చేపట్టారు. యానాం పురవీధులలోఈ కార్యక్రమం దొమ్మేటి శామ్యూల్ సాగర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ శాంతి ర్యాలీలో క్రైస్తవ సంఘాల నాయకులు పాస్టర్లు మాట్లాడుతూ ప్రపంచానికి మరియు క్రైస్తవ సమాజానికి మంచి మాటలను ప్రభువు బోధించిన సన్మార్గమును బోధించే ఇటువంటి దైవ ప్రవక్తలను, దేవుని పరిచారకులను ఇంత దారుణంగా చేయడం పట్ల శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు క్రైస్తవ సంఘాలు తెలిపాయి. ప్రభుత్వాలు స్పందించి పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి గల కారణాలు సమాజానికి మరియు కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, ఆయన మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, క్రైస్తవ సమాజంపై జరుగుతున్న దాడులను అరికట్టే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రైస్తవ సేవ జీవితంలో పాస్టర్లకు ఎన్నో అవాంతరాలు బెదిరింపులు ఎదురవుతున్నాయని, అటువంటి వాటిని ప్రభుత్వాలు అదుపు చేసే విధంగా ఉండాలని, పాస్టర్లను బెదిరించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని క్రైస్తవ సంఘాలు కోరుతున్నాయి. పాస్టర్ ప్రవీణ్ మృతికి సోషల్ మీడియాలోప్రజలను పక్కదారి పట్టించే విధంగా కొందరు పోస్టులు పెడుతున్నారని, ఇటువంటి పోస్టులు పెట్టే వారిపై కఠినమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని, పాస్టర్లపై దేవుని సేవకులు పై జరుగుతున్న దాడులపై ప్రభుత్వాలు స్పందించి చర్యలు తీసుకోవాలని శాంతి ర్యాలీలో క్రైస్తవ సంఘాలు కోరాయి. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాలకు మద్దతుగా యానాం మాజీ ఎమ్మెల్యే , పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పాల్గొని క్రైస్తవ సంఘాలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, కాకినాడ జిల్లా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు దొమ్మేటి శామ్యూల్ సాగర్, కె జయానంద్ కుమార్, డేవిడ్ రాజు, సుధాకర్, యానాం మరియు తాళ్ళరేవు మండల పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు, సభ్యులు,మండలంలోని అన్ని సంఘాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### జగ్జీవన్ రామ్ జీవితచరిత్రను
# పాఠ్యాంశాలలో చేర్చాలి

**కాకినాడ రూరల్: విశ్వం వాయిస్ న్యూస్ :** దేశాభివృద్ధి కొరకు బాబూ జగ్జీవన్ రామ్ చేపట్టిన పలురకాల సంస్కరణలను భవిష్యత్ తరాలు గుర్తుంచుకోనేలా ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా రూపొందించాలని. స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతిని కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం వేళంగి అరుంధతి పేట సంఘం పెద్దలు మరియు కులస్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించి,స్వతంత్ర భారతదేశానికి రక్షణ,రైల్వే, కార్మిక,వ్యవసాయ శాఖ తోపాటు పలు శాఖలకు కేంద్రమంత్రిగా పనిచేసి అనేక సంస్కరణలకు నాంది పలికిన బాబు జగ్జీవన్ రామ్ నేటి తరాలకు ఆదర్శనీయమైన నేత అని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తరహాలో జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రను పాఠశాల స్థాయిలో పాఠ్యాంశంగా చేర్చాలని, నేటితరం పాఠశాల,కళాశాల విద్యార్థులు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సెలవు వినియోగించుకోవడం తప్ప ఆయన గురించి ఏమీ తెలియని వారు ఉండడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటాలను తప్పనిసరిగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుంధతి పేట పెద్దలైన చాపల చిన్నారావు, చాపల శివ, చాపల రవి, చాపల వెంకన్న, మంద పల్లి పండు, చాపల యేసు, చాపల నలయ్య, చాపల రాజు, చాపల చిట్టి బాబు, చాపల వీరబాబు చాపల మహేష్,గోరింత శంకరయ్య, చాపల నాగర్జున, బులా చిరంజీవి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**కాకినాడ రూరల్ (కరప), విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజక వర్గం కరప మండలం కరప ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద 117వ జయంతి వేడుకలు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ నాయకులు చాట్రా ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, కాకినాడ రూరల్ మాజీ జడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథులుగా హాజరై డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ నాయకులు చాట్రా ఇమ్మానుయేల్, జనసేన పార్టీ కరప మండల అధ్యక్షులు బందారు మురళీ లు మాట్లాడుతూ బలహీన సామాజికవర్గంలో పుట్టి అనేక అవాంతరాలను అధిగమించి ఒకే పార్లమెంట్ నియోజకవర్గం నుండి 50 సంవత్సరాల పాటు ప్రాతినిధ్యం వహించిన ఏకైక నాయకులు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. అనంతరం అతిధులు తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ చిన్ననాటి నుండి స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ స్వాతంత్ర్యానంతరం తొలి దళిత కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేసి అనేక సంస్కరణలకు కార్యరూపం తీసుకువచ్చిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని, అటువంటి నాయకుడిని ఈరోజు గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని, అటువంటి ఎందరో మహానుభావుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని భావిభారత నిర్మాణానికి ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరప మండల మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్రగడ రమేష్, గొడ్డటిపాలెం గ్రామ సర్పంచ్ గోన అనూష ఆంజనేయులు, కరప మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దేవు వెంకన్న, పెనుగుదురు నీటి సంఘం అధ్యక్షులు తుమ్మలపల్లి గోవిందరాజులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు భోగిరెడ్డి కొండబాబు, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భోగిరెడ్డి గంగాధర్, సవరపు పెద్ద పాపారావు, శ్రీ అరుంధతి డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు మందపల్లి దయానందం, రాయి చిన్న, తాతపూడి శ్రీనివాసరావు, తాతపూడి రవి, పల్లేటి సత్యనారాయణ, పలివెల అప్పారావు, చాపల రవికుమార్, మందపల్లి మాచరాజు, మందపల్లి శ్రీను, పలివెల వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

### బాబు జగజీవన్ రామ్ 117వ జయంతి
# వేడుకల్లో పాల్గొన్న మంత్రి సుభాష్



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్**

స్వాతంత్ర సమరయోధుడిగా, సామాజికవేత్తగా, రాజకీయ వేత్తగా బాబు జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కొనియాడారు. శనివారం బాబు జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా రామచంద్రాపురం పట్టణం లోని ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో, రామచంద్రపురం మండలం నరసాపురపు పేట, తాడిపల్లి గ్రామాలలో ఆయన విగ్రహనికి మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. బీహార్ రాష్ట్రంలో సాధారణ కుటుంబంలో జన్మించిన బాబు జగజీవన్ రామ్ భారతదేశపు మొట్టమొదటి దళిత ఉప ప్రధానమంత్రిగా పనిచేయడం ఆదర్శనీయమన్నారు. 40 సంవత్సరాలు పాటు ఆయన పార్లమెంటు సభ్యులుగా పనిచేశారని.. దీని ద్వారా ప్రజలకు ఆయనపై రాజకీయవేత్తగా ఉన్న నమ్మకం అర్థం అవుతుందన్నారు. 1940- 46 మధ్యకాలంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అనేకసార్లు జైలు పాలయ్యారన్నారు. అంటరానితనం నిర్మూలన మీద అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు.1971 వ సంవత్సరంలో భారత్ పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా పనిచేస్తూ క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు. ఆయన మొట్టమొదటిగా కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని.. ఆయనను ఆదర్శంగా తీసుకొని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా కార్మికులకు మేలు చేసేలా తన బాధ్యతలు నిర్వహిస్తారని మంత్రి తెలిపారు. 1976లో దేశంలో ఆహార సంక్షోభం తలెత్తినప్పుడు కూడా క్రియాశీలికంగా వ్యవహరించి ప్రజలకు ఆహార సంక్షోభం నుంచి విముక్తి కల్పించారన్నారు. నేటితరం రాజకీయ నాయకులు అంతా ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని మంత్రి సూచించారు. దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగజీవన్ రామ్ ఎనలేని కృషి చేశారని ఆయన ఆశయ సాధన కోసం అందరం కలిసి పనిచేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసాపురపు పేట తాడిపల్లి సర్పంచులు లక్ష్మీ, బాలసుబ్రమణ్యం, ప్రజా ప్రతినిధులు దళిత సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### వాడ వాడలా ఘనంగా
# బాబు జగజ్జీవన్ రామ్ జయంతి మహోత్సవాలు

## ముఖ్య అతిధిగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు భోగిరెడ్డి కొండబాబు బ్రదర్స్



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కీ. శే. డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ గారి 117వ జయంతి సందర్భంగా, కాకినాడ జిల్లా, కరప మండలం, జేడ్. భావారం గ్రామంలో బుంగ దుర్గాప్రసాద్ (బాబీ) ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకలకు శ్రీ బాబు జగజ్జివన్ రామ్ గారి విగ్రహానికి పుష్ప మాలాంకృతం చేసి, నివాళులర్పించిన కాకినాడ రూరల్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు భోగిరెడ్డి కొండబాబు , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భోగిరెడ్డి గంగాధర్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భోగిరెడ్డి గంగాధర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషిచేసిన సంఘ సంస్కర్త, భారతదేశ మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధుల్లో మొట్టమొదటి పోరాటయోధుడు బాబు జగజ్జివన్ రావు గారు. ఆ మహనీయుని జయంతి చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు అణగారిన వర్గానికి అండగా ఉండి నేడు వాళ్ళందరినీ పదిమందిలో తిరిగే అర్హత తెచ్చిన మహనీయుడు బాబు జగ్జీవన్ రావు అని తెలిపారు. ఈ సందర్భంగా బాబూ జగ్జీవన్ రామ్ గారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ సారథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపముఖ్య మంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ చొరవతో కాకినాడ రూరల్



నియోజకవర్గం ఎమ్మెల్యే పంతం నానాజీ పర్యవేక్షణలో వెనకబడిన వర్గాల వారి హక్కులకు న్యాయం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన జడ్. భావారం జనసేన పార్టీనాయకులు శాఖా వంశీ, గొడ్డెట్టిపాలెం సర్పంచ్ గోన అనూష ఆంజనేయులు, అటెండర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సవరపు పాపారావు,లాజరు రాజేష్, గంగాధర్, అజయ్ నూతన్, వంశీ, రిషి, పుల్లయ్య కుర్మారావు, బాబి, సుధీర్, నక్క మల్లేశ్వరరావు, బ్రహ్మాజీ పెద్దలు మరియు యూత్ తదితరులు పాల్గొన్నారు.

### జగజ్జీవన్ రామ్ విగ్రహాభివృద్ధికి
# రూ. 12,500 విరాళం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బాబూజీగా ప్రసిద్ధి చెందిన భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ 4వ ఉప ప్రధాన మంత్రి, రాజకీయ నాయకుడు, వివిధ శాఖలతో మంత్రిగా పనిచేసి భారత ప్రజలకు ఉత్కృష్టమైన సేవలను అందించిన ఉత్తమోత్తమ నేత బాబూజగజ్జీవన్ రామ్ జ్ఞాపకాలకు ప్రతిరూపమైన ఆయన ప్రతిమ అభివృద్ధికి అరుంధతీయులు నడుం బిగించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం గొంధికొత్తపల్లిలోని అరుంధతీయుల కాలనీలో గతంలో ఏర్పాటు చేసిన బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహం సంరక్షణకు, అభివృద్ధికి కృషి చేస్తున్నారు అరుంధతీయులు. విగ్రహానికి నీడనిచ్చే పైకప్పు నిర్మాణంలో దాతలు తమ శక్తి కొద్దీ విరాళాలను అందించి ఇతోధికంగా సహకరిస్తూన్నారు. ఇందులో భాగంగా స్థానిక సర్పంచ్ ఈగల విజయదుర్గ రవికుమార్ దంపతులు తమ వంతు సామాజిక బాధ్యతగా తమ సొంత సొమ్ములు రూ. 12,500 లను విరాళంగా విగ్రహం అభివృద్ధి కమిటీ సభ్యులకు శనివారం అందజేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఈగల అప్పారావు, ఈగల దేవుళ్ళు, మఠం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భద్రం మాస్టర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి కార్యక్రమం దళిత గిరిజన బీసీ ముస్లిం క్రైస్తవ ఐక్య వేదిక అధ్యక్షులు డోకుబుర్ర భద్ర0 మాస్టర్ అధ్యక్షతన ముగ్గుపేట ఘాటి సెంటర్ నందు ఘనంగా జరిగింది ముందుగా ముగ్గు పేట విగ్రహాలకు ముగ్గుపేట గ్రామ పెద్దలు నూతన కమిటీ సభ్యులచే పూలమాల అంకృతలను జరిగిన తర్వాత ఊరేగింపుగా ఘాటీ సెంటర్ కు వచ్చి గాటి సెంటర్ నందు ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జగజ్జివన్ రావు పూలే గాన్సీరామ్ గార్ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమం పాల్గొన్న సభ్యులు మాట్లాడుతూ ఈ భారత దేశ చరిత్రలో ఏప్రిల్ నెలకు ఒక ప్రత్యేకమైనటువంటి గుర్తింపు మహాబావులు బహుజనులకు మేలు చేసే మహోన్నతులు



పుట్టిన నెల అని 5 తారీకు బాబు జగ్జీవన్ రామ్ 11 వ తారీకు మహాత్మ జ్యోతిరావు పూలే 14 వ తారీకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుట్టిన రోజు కార్యక్రమాలు బహుజనలందరూ జరుపుకునే రోజులని కొనియాడారు. ఆ విధంగానే ఆ మహోన్నతుల యొక్క ఆలోచన ఆశయాలను పాటిస్తూ భవిష్యత్తులో బహుజను లందరూ ఏకమై కాన్సిరాం ఏ విధంగా రాజ్యాధికారం తీసుకొచ్చారో వారి బాటలో నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ దైవ కృప ఆటో యూనియన్ సభ్యులు. బహుజన నాయకులు ఆవుపాటి ఉమా శంకర్, పెదపూడి కుమార్ ముగ్గు పేట పెద్దలుజి .ఏలియా, ఏ .సోమరాజు ఏ .అప్పారావు పి కృపానందంకే . నాగేశ్వరరావు వి.వీరన్న వై.లాజరు. పి.స్వామి.టీ.అప్పారావు. వై.జాను కే . సత్తిబాబు పి.రాంబాబు వై నాగేశ్వరరావు ఎమ్ వీరబాబు పి.రాజు వై.సత్యనారాయణ .పి.సత్తిపండు మరియు నూతన కమిటీ సభ్యులు ఏ.సూరిబాబు ఎమ్ కొఠారి కే.సాయి ఎమ్.సత్తిబాబు ఎమ్.వీరబాబు. కే.రాజు ఏ.దుర్గారావు పి.రాజు తదితరులు పాల్గొని మహానుభావులకు జ్యోహార్లు అర్పించారు.

# ఏప్రిల్ 11న రాష్ట్రవ్యాప్తంగా బీసీ సమరభేరి

## అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద ధర్నాలు.. బిఎస్పీ రాష్ట్రప్రధాన కార్యదర్శి చిత్రసేను వెల్లడి

**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ న్యూస్:** బీఎస్పీ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన మహాత్మా జ్యోతిభా పూలే జయంతి సందర్భంగా బీసీ సమరభేరి పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్టు బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మాపు చిత్రసేన వెల్లడించారు.ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయకుమార్, జిల్లా ఇన్‌చార్జ్ పరమట గణేశ్వరరావు తదితరులతో కలిసి బీసీ సమరభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. బీసీలకు 52 శాతం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద మహాధర్నాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.గుమ్మాపు చిత్రసేన, పట్నాల విజయకుమార్,పరమట గణేశ్వరరావు మాట్లాడుతూ ఆధునిక విప్లవ పోరాట వీరుడు




మహాత్మా జ్యోతిభా పూలే జయంతి బీసీలకు 52 శాతం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద మహాధర్నాలు నిర్వహిస్తున్నట్టు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నా మని బీసీలందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని 340 ఆర్టికల్ ద్వారా 27 శాతం రిజర్వేషన్లు వచ్చాయని, బీసీల సమగ్రాభివృద్ధికి మండల్ కమీషన్ వేసి వారి స్థితిగతులను అధ్యయనం చేయాలనే లక్ష్యంతో చర్యలు చేపట్టారన్నారు. ఆనాడు బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరామ్, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయవతి పార్లమెంట్ వద్ద ఆందోళన చేపట్టి విపి సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో ఉద్యమం చేసారన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే బీసీ కులగణపై గత ప్రభుత్వ నివేదికను బహిర్గతం చేయడమా, లేక మళ్లీ సర్వే చేసి నివేదిక ఇస్తారా అన్నది తేల్చాలని డిమాండ్ చేసారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు రాజ్యాధికారం దక్కకుండా అతి తక్కువ జనాభా ఉన్న సామాజిక వర్గాలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. సమావేశంలో పలు నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు మునీంద్ర, కొల్లాపు శ్రీను, కొడవర్తి సూరిబాబు, నక్కా వెంకట రత్నం రాజు, కొల్లాటి అబ్బులు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.






### చిన్నకొండేపూడిలో ఘనంగా

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## సీపీఐ (ఎంఎల్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు నివాళి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని తూర్పుగోదావరి జిల్లాలోని సీతానగరం మండలం చిన్న పిల్లలు కూడా చిన్నకొండేపూడి గ్రామంలో ఘనంగా నివాళు లర్పించారు. సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలోని కొత్తపేట మరియు పాతపేట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పలివెల వీరబాబు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. దళిత వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ, నేటి సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నందమూరి చిట్టి స్వామి, టీ.రమేష్, సిద్దె నాగరాజు, చీడీపీ వీర్రాజు, చీడిపి దావీద్, చీడీపీ వెంకటరమణ, చిడిపి సత్యానందం, చిడిపిశ్రీను, సిర్రా బ్రహ్మ కృష్ణ మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారంతా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది.

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ

# కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం చిన కొండేపూడి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ ఆధ్వర్యంలో ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రైతుల కోసం గిట్టుబాటు ధరలు కల్పించామని, పండించిన ప్రతి గింజ కూడా కొనుగోలు చేస్తామని, రైతులకు కావలసిన పరికరాలు ధాన్యం సంచులు అవసరమైన మేరకు సకాలంలో అందిస్తామని, రైతును రాజుల బ్రతికేలా , రైతు కుటుంబాలకు నష్టం వాటిల్లకుండా చూసే భాద్యత మన ప్రభుత్వం తరపున నేను తీసుకుంతానని సభాముఖంగా తెలియపరిచారు.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేశామని అలాగే గత ప్రభుత్వం ఇచ్చిన ధర కంటే ఇప్పుడు అధిక ధరకు కొనుగోలు చేసి రైతుల అభ్యున్నతికి పాటు పడే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలియజేసారు. అదే విధంగా గతంలో ధాన్యం అమ్ముకోవడానికి ఎక్కడో దూరంగా ఉన్న రైస్ మిల్లులకు వెళ్లి అమ్ముకునేవారని కానీ నేడు మీకు దగ్గరగా అందుబాటులో ఉండే ఏదైనా రైస్ మిల్ నందు ధాన్యం అమ్ముకునే వెసులుబాటు కల్పించామని పేర్కొన్నారు. రైతులకు ఎప్పుడు ఏ కష్టమొచ్చినా నేను మీకు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చిన రాముడు, ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ , అగ్రికల్చర్ ఎడి మల్లిఖార్జున రావు, ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ ఏ ఓ,ఎమ్.ఎస్ ఒ, జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



### వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్

# కృషి మరువలేనిది

## రౌతు, సుధారాణి సురేష్

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయులు బాబు జగజ్జీ వన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రుడా మాజీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు సూచించారు.జగ్జీవన్ 117 జయంతి వేడుకలు స్థానిక ఏ సి రెడ్డి కాలనీలో శ్రీమంతుల రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి రౌతు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన జగ్జీవన్ రామ్ కేంద్రంలో ఉప ప్రధానిగా మొదలుకుని కేంద్ర మంత్రివర్గంలో పలు దఫాలు అనేక కీలక శాఖలకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించారన్నారు. 30 సంవత్సరాల పాటు పార్లమెంటు సభ్యుడిగా ఉన్న ఆయన తన జీవితకాలంలో బడుగు బలహీనవర్గాలను అట్టడుగు స్థాయి నుండి ఉన్నత స్థాయికి చేర్చడానికి ఎంతో కృషి చేశారన్నారు. విద్య పరంగా బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం, కలకత్తా విశ్వ విద్యాలయాల్లో ఉన్నత విద్యనభ్యసించారన్నారు. జగజ్జీవనరావ రామ్ ఆశయ సాధనకు నిజమైన నివాళి ఇక్కడున్న మీరందరూ మీ పిల్లలకు మంచి చదువు చెప్పించి మంచి స్థాయిలో వారు నిలబడేలా చూడాలని రౌతు అన్నారు. అనంతరం మాజీ కార్పొరేటర్ బాపన సుధారాణి సురేష్, శ్రీమంతుల రమణ,మహిళలకు చీరలు ,చిన్నారులకు స్వీట్ పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు మార్తి నాగేశ్వరావు, వాకచర్ల కృష్ణ, తలుపూరి ప్రసాద్, జాన్ మోజెస్,రాజమండ్రి మైనార్టీ సెల్ అధ్యక్షుల ఆరిఫుల్లా ఖాన్, మారంపూడి చిన్నయ్య,కొమ్ము శ్రీను,నాగేశ్వర రావు, జొన్నాడ విల్సన్, మోర్త రాజు,మహేష్,బోను పండు,తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

### ఉత్సాహంగా రాష్ట్రస్థాయి

# రెజ్లింగ్ పోటీలు ప్రారంభం

*అండర్-15,అండర్- 20 బాలబాలికలకు..*

*లాంఛనంగా ప్రారంభించిన జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్*

*రాజమండ్రిలో మళ్ళీ పురాతన రెజ్లింగ్ క్రీడకు జీవం పోయాలి : వక్తల ఆకాంక్ష*





**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ న్యూస్ :** రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్,ఏపీ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలు శనివారం రాజమండ్రి సమీపంలోని ఎస్.వి.పి.వి. కల్యాణ మండపంలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. అండర్-15,అండర్ -20 బాలుర బాలికల విభాగంలో నిర్వహిస్తున్న ఈ కుస్తీ పోటీలకు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాల నుంచి 350 మంది రెజ్లర్స్ హాజరయ్యారు. ఈ పోటీలను శనివారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐకాన్స్ చార్టర్ ప్రెసిడెంట్ రొటేరియన్ తీగెల రాజా అధ్యక్షతన జరిగిన సభలో జి.ఎస్.ఎల్. ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు,ఏపి అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్యాలరావు, కార్యదర్శి వెంకటరమణ,జిల్లా కార్యదర్శి ఎలీషా రావు,ఐకాన్స్ రాజమహేంద్రవరం ప్రెసిడెంట్ ఇమ్మని వెంకట్, కార్యదర్శి సురేష్ ఉదయగిరి, ఉపాధ్యక్షుడు వెంకన్న బాబు, కోశాధికారి కామేశ్వరీదేవీ, స్పోర్ట్స్ చైర్మన్ మద్దూరి శంకర్, గ్రంధి రాజా,రోటరీ రివర్ సిటీ అధ్యక్షుడు నాళం నరసింహరావు, కల్యాణ మండపం అధినేతలు బూరుగుపల్లి రామారావు, బూరుగుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.వక్తలు మాట్లాడుతూ ఉత్తరాదిలో రెజ్లింగ్ క్రీడకు ఎంతో ఆదరణ ఉందని, ఈ క్రీడాకారులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉంటాయని చెప్పారు.ఏపీలో ఈ పురాతన రెజ్లింగ్ క్రీడకు మళ్ళీ జీవం పోయాలని ఆకాంక్షించారు. తూర్పుగోదావరిజిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఎలీషా రావు మాట్లాడుతూ రాజమండ్రిలో ఒకప్పుడు మాదిరెడ్డి చెన్నకేశవరావు కుస్తీ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ చాంపియన్ అయ్యారని ఆనాడు ఇక్కడ తాలింఖానాలు ఉండేవని ఎందరో కుస్తీ క్రీడాకారులు మట్టిలో కుస్తీలు పట్టేవారని తెలిపారు.ఇప్పుడు మేట్ మీద రెజ్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. తాలింఖానాలు ఏర్పాటు చేసి పాఠశాలల్లో విద్యార్థులను మళ్ళీ రెజ్లర్స్ గా తీర్చిదిద్దుతామని చెప్పారు.

### మంచి ఆలోచనాపరులు

# బాబూ జగ్జీవన్ రామ్

## ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హితవు.. 117వ జయంతి సందర్భంగా నివాళులు

## 49వ డివిజన్లో రూ. 10 లక్షలతో బాబూ జగ్జీవన్ రామ్ స్మారక భవనం ప్రారంభం





**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ న్యూస్ :** ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు మంచి ఆలోచనపరులు బాబూ జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ఆయన విగ్రహాలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పూల మాలలు వేసి నివాళు లర్పించారు. 49వ డివిజన్లో రూ. 10 లక్షలతో నిర్మించిన బాబూ జగ్జీవన్ రామ్ స్మారక భవనం,31వ డివిజన్ చింతలపేటలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా తదితరులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం 49వ డివిజన్లో టీడీపీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు రాచపల్లి ప్రసాద్ అధ్యక్షతన, 49వ డివిజన్ ఇంచార్జ్ దుత్తరపు గంగాధర్ పర్యవేక్షణ, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్న రాజు సారథ్యంలో జరిగిన సభలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడాతూ ఇప్పటి అలాగే భవిష్యత్తు తరాలకు బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ వారి గురించి తెలియాలన్నారు. అలా తెలియాలి అంటే ఇలాంటి విగ్రహాలు, స్మారక భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. వీరిద్దరూ మనందరి వారని అన్నారు. త్వరలో రెండు అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వారి సేవలు భవిష్యత్తు తరాలకు తెలియాలన్నారు. డివిజన్లోని అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ గురించి చెబుతూ ఆయన చదువుకున్న పాఠశాలలోనే మొదటిసారిగా అంటరానితనాన్ని అనుభవించారని అన్నారు. ఆయన అనుభవాలే ఆయన దళిత జనుల జాగృతివైపు ముందుకు సాగడానికి ప్రేరణనిచ్చాయన్నారు. జగ్జీవన్ రామ్ జీవిత కాలంలో ఎన్నో అవమానాలు, ఆటంకాలు ఎదుర్కొని సమాజాన్ని ప్రభావితం చేయగలిగారని, అంతటి కష్టకాలంలో కేవలం 27 ఏళ్ల వయస్సులోనే శాసన మండలి సభ్యునిగా ఎన్నిక కావడం ఆయనకే చెల్లిందని, 52 ఏళ్లపాటు పార్లమెంటును ఏలిన మహా అనుభవ శీలి అని, వ్యవసాయ, రక్షణ, ఆరోగ్య, రైల్వేశాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన ఆయన 1986 జూల్కై 6న పరమపదించారన్నారు. దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలుచేయడానికి జగ్జీవన్రామ్ చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేనిదని, అవమానాలు, ఆటంకాలను విజయాలుగా మలుచుకున్న నిజమైన దేశ నాయకుడు జగ్జీవన్రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు


## ఒక సంఘ సంస్కర్త గా సంఘాల అభివృద్ధికి ఎంతో కృషి.. జిల్లా కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు,ఎస్పీ నరసింహ కిషోర్, జెసి చిన్నరాముడు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజకీయ నాయకుడుగా, స్వాతంత్ర్య సమరయోధుడు గా , మంత్రిగా కాకుండా ఒక సంఘ సంస్కర్త గా సంఘాల అభివృద్ధికి ఎంతో కృషి చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక జాంపేట సెయింట్ పాల్స్ చర్చి సెంటర్ లో బాబు జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు, ఎస్పీ నరసింహా కిషోర్, జెసి చిన్న రాముడు, సంఘాల ప్రతినిధులతో కలిసి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, సమాజ శ్రేయస్సు ఆకాంక్షించే వ్యక్తిగా బాబు జగజ్జీవన్ రామ్ చేసిన కృషిని కొనసాగిస్తూ, మరికొందరికి ఆదర్శంగా నిలవాలని పిలుపు ఇచ్చారు. సంఘం కోసం ఆలోచించండి, సామాజిక న్యాయం జరగాలన్న ఆయన ఆశయాలను పుణికి పుచ్చుకోవాల్సి ఉందన్నారు. సమాజంలో అసమానతలు ఉండరాదు, రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని ఖచ్చితంగా పాటించాలని కోరారు. వారి ఆశయాల స్ఫూర్తి నీ అందరిలో నింపడానికి జగజ్జీవన్ రామ్ వంటి మహనీయుల జన్మ దిన వేడుకలు జరుపుకోవడం, యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. మన చుట్టూ ఉన్న వారి అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ, ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు ఆశయ సాధన కోసం చిత్తశుద్ధి కలిగిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేయారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి , సామాజిక అసమానతులు అధిగమించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. దేశ నిర్మాణ క్రమంలో, సంఘాల ఔనిత్యానికి తగిన గుర్తింపు ఇవ్వడం లో ఆయన చేసిన కృషి నిరుపమాన మన్నారు. అట్టడగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా దళితులు అందరూ ఐక్యత గా ఉండాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు పిలుపు ఇచ్చారు. సమాజంలో ఉన్న సామాజిక అసమానతలను తొలిగే వరకు కలిసి కట్టుగా ఉండి రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని ఖచ్చితంగా పాటించాలని కోరారు. బాబు జగజ్జీవన్ రామ్ వంటి స్ఫూర్తి ఇచ్చే నాయకులని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. మీ పక్షాన నిలబడతానిని, ఏ అవసరం వొచ్చినా అందుబాటులో ఉంటానని తెలియ చేశారు. జాతీయ ఔనిత్యాన్నీ కాపాడే బాధ్యత మనపై ఉందన్నారు. క్వారీ మార్కెట్ లో రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం సొంత నిధులతో చేపట్టడం జరిగిందన్నారు. ఈరోజు బాబు జగజ్జీవన్ విగ్రహాన్నీ, స్మారక భవనాన్నీ ప్రారంభించుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు.



ఎస్పీ డి నరసింహా కిషోర్ మాట్లాడుతూ, ఎంతో కష్ట పడితే మనకు స్వతంత్రం వచ్చింది, దానిని కాపాడుకోవడం మన చేతుల్లో ఉంది. జగజ్జీవన్ వంటి నాయకుల అడుగులో అడుగులు వేస్తూ, రాజ్యాంగాన్ని పరిరక్షణా భాధ్యత మనపై ఉందన్నారు. వారి జన్మదినాన్ని ఒక పండుగలా జరుపుకోవడం వారి ఆశయాల స్ఫూర్తి కలిగిస్తోందని అన్నారు. రాజ్యాంగ విలువలు కాపాడుకుంటూ ఒక గొప్ప భారత దేశ నిర్మాణంలో భాగస్వామ్యం అయినపుడు వారికి ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ డి నరసింహా కిషోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తి బాబు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్ ఎస్ శోభారాణి, ఆర్ ఎమ్ సి సిటీ ప్లానర్ జి. కోటయ్య , స్థానిక కుల సంఘాల ప్రతినిధులు వెంట్రాపాటి వీర్రాజు, రెడ్డి మానేశ్వర రావు,తాళ్లూరి బాబు రాజేంద్ర ప్రసాద్, కోరుకొండ చిరంజీవి, దొండపాటి క్రిష్టాఫర్ , పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా చీరలను పంపిణీ చేయడం జరిగింది.



బాలీవుడ్

# పబ్లిసిటీ కోసం మరీ ఇంత బోల్డ్‌గానా..!

ముద్దుగుమ్మ కంగనా శర్మ రెగ్యులర్‌గా తన బోల్డ్ లుక్ కారణంగా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. సాధారణంగా హీరోయిన్స్ స్కిన్ షో చేస్తేనే మీడియా దృష్టిని ఆకర్షించడం, సినీ జనాల దృష్టిని ఆకర్షించడం జరుగుతుంది. అందుకే కాస్త బోల్డ్‌గా ఔట్ ఫిట్‌ను ధరించి కనిపిస్తూ ఉంటారు. హీరోయిన్స్‌కి అలా కనిపించడం అనేది తప్పని విషయం. ఈ పోటీ ప్రపంచంలో స్కిన్ షో చేయడం ద్వారానే నిలదొక్కుకోగలరు. తప్పని పరిస్థితుల్లో చాలా మంది హీరోయిన్స్ స్కిన్ షో చేస్తున్నామని చెబుతూ ఉంటారు. అయితే కొందరు మాత్రం శృతి మించి మరీ స్కిన్ షో చేస్తూ ఉంటారు. ఇది కొందరు హీరోయిన్స్ విషయంలో శృతి మించడంతో విమర్శలు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. కంగనా శర్మ పుట్టిన రోజు వేడుక ఇటీవల ముంబైలో జరిగింది. సాధారణంగా ఫోటో షూట్స్‌కి ఒకింత స్కిన్ షో చేసినా పర్వాలేదు. కానీ బర్త్‌డే వేడుక పబ్లిక్‌గా జరుగుతూ ఉంది. అయినా కూడా కంగనా శర్మ శృతి మించిన షో తో అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. ఆమె ఔట్ విషయంలో చాలా మంది విమర్శలు గుప్పించారు. బర్త్ డే కేక్ కట్ చేసిన సమయంలో గోల్డెన్ కలర్ గౌనులో కనిపించింది. బోల్డ్ లుక్ తో సోషల్ మీడియాలో వైరల్ అయింది. స్టైలిష్ బ్రాస్‌లెట్, ఉంగరాలు, నెక్ పీస్, చెవి పోగులతో చాలా అందంగా కంగనా శర్మ కనిపించింది. కానీ ఆమె ఔట్ ఫిట్ విషయంలో మాత్రం చాలా బోల్డ్‌గా కనిపించడంతో విమర్శలు ఎదుర్కొంటోంది. ఇండస్ట్రీలో ఆఫర్ల కోసం స్కిన్ షో చేయడం తప్పదని చాలా మంది అంటూ ఉంటారు. కానీ మరీ ఇంత బోల్డ్‌గా స్కిన్ షో చేయాల్సింది కాదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి స్కిన్ షో ఫోటోల కారణంగా ఆమెపై గౌరవం తగ్గుతుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉంటే, మరి కొందరు మాత్రం ఆమెను సమర్ధిస్తున్నారు. గ్లామర్ ప్రపంచంలో ఉన్న పోటీకి తగ్గట్లుగానే ఆమె కనిపించింది. అందులో తప్పేం లేదు, ఆమె చేసింది పెద్ద తప్పేం కాదు అన్నట్టుగా ఆమెను సమర్ధిస్తున్న వారు చాలా మంది ఉన్నారు. మ్యూజిక్ వీడియోలతో కెరీర్‌ను ఆరంభించిన ఈమె మెల్ల మెల్లగా వెబ్ సిరీస్‌ల్లో నటించే అవకాశాలు దక్కించుకుంది.

# కల్కి-2 అప్డేట్ ఇచ్చిన నాగ్ అశ్విన్



డైరెక్టర్ నాగ్ అశ్విన్ గురించి, ఆయన టాలెంట్ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. ఎవడే సుబ్రమణ్యం సినిమాతో ఇండస్ట్రీలోకి డైరెక్టర్ గా ఎంట్రీ ఇచ్చిన నాగి, మొదటి సినిమాతోనే తన టాలెంట్ ను ప్రూవ్ చేసుకున్నారు. రెండో సినిమాగా సావిత్రి జీవిత కథను మహానటి పేరుతో తెరకెక్కించి నెక్స్ట్ లెవెల్ లో తన సత్తా చాటారు. మహానటి తర్వాత నాగి ఎవరితో సినిమా చేస్తాడా అని అందరూ అనుకుంటున్న టైమ్ లో ప్రభాస్ తో సినిమాను అనౌన్స్ చేసి అందరికీ షాకిచ్చారు. గతేడాది రిలీజైన కల్కి సినిమాతో ప్రపంచవ్యాప్తంగా తన సత్తాను చాటిన నాగి, ఆ సినిమాతో బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించి ఎన్నో రికార్డులు సృష్టించారు. కల్కి రిలీజై రూ.1000 కోట్ల మార్క్ ను అందుకున్నప్పటి నుంచి ప్రభాస్ ఫ్యాన్స్ కల్కి2 ఎప్పుడెప్పుడొస్తుందా అని వెయిట్ చేస్తూ ఆ సినిమాకు సంబంధించిన ఎవరు కనిపించినా అడుగుతూ వస్తున్నారు. నాగ్ అశ్విన్ ఏదైనా పబ్లిక్ ఈవెంట్స్ కు వెళ్లినా బయట ఎక్కడైనా కనిపించినా ఆయన్ని కూడా కల్కి2 ఎప్పుడనే ప్రశ్నని అడుగుతూనే ఉన్నారు. రీసెంట్ గా తన మొదటి సినిమా ఎవడే సుబ్రమణ్యం రీరిలీజ్ సందర్భంగా ప్రెస్ మీట్ లో కూడా నాగిని ఇదే ప్రశ్న అడిగారు. ఇప్పుడు నాగి తన ఫ్యామిలీతో కలిసి తిరుమల ఆలయాన్ని సందర్శించి స్వామి వారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. దర్శనం చేసుకుని గుడి బయటకు రాగానే అక్కడికి భారీ ఎత్తున ఫ్యాన్స్ గుంపు గూడి నాగితో సెల్ఫీలు తీసుకోవడానికి ఎగబడ్డారు. ఈ సందర్భంగా అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న కల్కి2 గురించి మీడియాతో మాట్లాడారు నాగి. చాలా కాలం తర్వాత తిరుమల వచ్చి స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్న నాగి, తెలుగు చిత్ర పరిశ్రమ ఎప్పుడూ బావుండాలని దేవున్ని కోరుకున్నట్టు తెలిపాడు. కల్కి2 గురించి మాట్లాడుతూ ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతున్నాయని, సినిమా సెట్స్ పైకి వెళ్లడానికి చాలా టైమ్ పడుతుందని తెలిపారు.

# బూతు ప్రమోషన్ భావ్యమేనా?




సినిమా రిలీజ్ కు ముందు సెన్సార్ అనేది ఒకటుంటంది. అసభ్యకర సన్నివేశాలు.. అభ్యంతరాలు ఏవైనా.. బూతు పదజాలం ఏవైనా ఉంటే? సెన్సార్ నుంచి క్లియరెన్స్ వచ్చినా తర్వాతే ఆ సినిమాలు రిలీజ్ అవు తుంటాయి. అవసరం మేర ఆయా సన్నివేశాలను తొలగించడం... లేదా మ్యూట్ చేయడం జరుగుతుంది. ఆ తర్వాతే థియేటర్ కాపీ రెడీ అవుతుంది. సెన్సార్ ఇచ్చిన సర్టిఫికెట్ ను బట్టి ఎంత వయసు ఉన్నవారు సినిమా చూడొచ్చు? అన్న కండీషన్లు అప్లై అవుతుంటాయి. మరి సినిమా రిలీజ్ కు ముందు పరిస్థితి ఎలా ఉంటుందంటే? అదే సినిమాని వీలైనంతగా జనాల్లోకి తీసుకెళ్లే ప్రక్రియలో భాగంగా రిలీజ్ అయ్యే టీజర్లు, ట్రైలర్లు..గ్లింప్స్ లో ఎలాంటి బూతు పదజాలం దొర్లుతుందో తెలిసిందే. ఈ మధ్యనే జాక్, సహా నాని కొత్త సినిమా ప్యారడైజ్ ప్రచార చిత్రాల్లో అసభ్యతో ఏ రేంజ్ లో తాండవం చేసిందో తెలిసిందే. ఈ రెండు ప్రచార చిత్రాల్లో కూడా బూతులు నింపేసారు. వాళ్లెంతటి గొప్ప కళాఖండాలు తీసారో తెలియదు గానీ సినిమా పేరుతో ప్రచార చిత్రాలను అలా రిలీజ్ చేయడంపై చాలా సోషల్ మీడియాలో చాలా వ్యతిరేకత వ్యక్త మైంది. అంతకు ముందు మరో యంగ్ హీరో విశ్వక్ సేన్ నటించిన కొన్ని సినిమాల్లో కూడా ఇలాంటి బూతు పదజాలం దొర్లింది. వాస్తవానికి ఈ ట్రెండ్ అర్జున్ రెడ్డి నుంచి మొదలైంది. ఆ తర్వాత కొంత మంది హీరోలు అనుసరించారు. ఇంకా మూలాలోకి వెళ్తే రాంగోపాల్ వర్మ ఈ ట్రెండ్ కి సృష్టి కర్తగా చెప్పాలి. ఇలాంటి వాటితో సినిమాకి మంచి పబ్లిసిటీ దక్కుతుం దన్నది వాస్తవం. అలాంటి వాటినే చూడటానికి యువత పోటీ పడుతుంది. అదే సమయంలో ఆ ప్రభావం యువతపై కూడా పడుతుందని సామాజిక సంఘాలు మండిపడుతు న్నాయి.

## డార్క్ షేడ్‌లో
# క్యూట్ బ్యూటీ



చిన్నారి పెళ్లి కూతురు సీరియల్‌తో తెలుగు ప్రేక్షకులకు బుల్లి తెర ద్వారా పరిచయం అయ్యి, ఆ తర్వాత ఉయ్యాల జంపాల సినిమాతో వెండి తెరపై అడుగు పెట్టింది. మొదటి సినిమాతో హీరోయిన్‌గా మంచి గుర్తింపు దక్కించుకున్న అవికా గోర్ ఆ తర్వాత పలు సినిమాల్లో నటించి మెప్పించింది. హీరోయిన్‌గా అవికా గోర్ కొన్నాళ్ల పాటు బిజీగా ఉన్నప్పటికీ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకోవడంలో విఫలం అయ్యింది. అంతే కాకుండా కొన్ని అనవసర ఎంపికల కారణంగా సినిమా ఇండస్ట్రీలో ఈమె క్రేజ్ తగ్గుతూ వచ్చింది. టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో ఈమెకు ఆఫర్లు లభించడమే కష్టం అయింది. ఇండస్ట్రీపై ఆసక్తి, ఫ్యాషన్‌తో అవికా గోర్ ప్రయత్నాలు చేస్తూనే వచ్చింది. ముఖ్యంగా తన ఫిజిక్ విషయంలో ఉన్న విమర్శలను ఆమె పోగొట్టుకునే ప్రయత్నం చేసింది. చాలా మంది హీరోయిన్స్ మాదిరిగానే బరువు తగ్గడం ద్వారా మరోసారి ఇండస్ట్రీలో రీ ఎంట్రీ ఇచ్చే అవకాశం దక్కించుకుంది. రీ ఎంట్రీలోనూ అవికా కు అంతంత మాత్రమే అన్నట్లుగా ఆఫర్లు వచ్చాయి. అందరు హీరోయిన్స్ మాదిరిగానే ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అవికా గోర్ సైతం రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేసిన ప్రతి సమయంలోనూ వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా మరోసారి ఈమె షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. డార్క్ షేడ్ ఔట్ ఫిట్ తో పాటు డార్క్ కలర్ లిప్ స్టిక్ కనిపించింది. అవికా క్యూట్ అందాలతో ఆకట్టుకుంది. సాధారణంగా హీరోయిన్స్ స్కిన్ షో చేసిన ఫోటోలకు మంచి డిమాండ్ ఉంటుంది. కానీ ఈ ఫోటోల్లో అవికా పెద్దగా స్కిన్ షో చేయకున్నా అందంగా కనిపించడం ద్వారా ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

మూవీ రివ్యూ :

# టెస్ట్

నటీనటులు: మాధవన్-నయనతార సిద్దార్థ్-మీరా జాస్మిన్-వినయ్ వర్మ కాళి వెంకట్-ఆడుగళం మురుగదాస్ సంగీతం: శక్తి శ్రీ గోపాలన్ ఛాయాగ్రహణం: విరాజ్ సింగ్ గోహిల్ రచన: సుమన్ కుమార్-శశికాంత్ నిర్మాతలు: శశికాంత్-చక్రవర్తి రామచంద్ర దర్శకత్వం: శశికాంత్



కథ: అర్జున్ వెంకట్రామన్ (సిద్దార్థ్) భారత క్రికెట్ జట్టులో పేరుమోసిన బ్యాటర్. జట్టుకు ఎన్నో విజయాలందించి గొప్ప ఆటగాడిగా పేరు తెచ్చుకున్న అతను.. కెరీర్ చరమాంకంలో ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడతాడు. పాకిస్థాన్ జట్టుతో ప్రతిష్టాత్మక టెస్టు సిరీస్‌తో తన కెరీర్ కు ముగింపు పలకాల్సిన స్థితికి చేరుకుంటాడు. మ్యాచ్ మొదలు కాబోతుండగా.. అతణ్ని మ్యాచ్ ఫిక్సింగ్ ఉచ్చులోకి దించాలని బెట్టింగ్ సిండికేట్ ప్రయత్నించి విఫలమవుతుంది. మరోవైపు ఆ సిండికేట్ దగ్గర బాధితుడైన సైంటిస్ట్ శరవణన్ (మాధవన్).. టీచర్ అయిన తన భార్య కుముద (నయనతార) వెంట తమ ఇంటికి వచ్చిన అర్జున్ కొడుకును కిడ్నాప్ చేసి తన సమస్యలన్నీ పరిష్కరించుకోవడానికి ప్రణాళిక రచిస్తాడు. మరి అతడి ప్రయత్నం ఎంతమేర ఫలించింది.. అర్జున్ మ్యాచ్ ఫిక్సింగ్ చేశాడా.. ప్రతిష్టాత్మక మ్యాచ్ లో తన ప్రదర్శన ఎలా సాగింది.. ఇండియా మ్యాచ్ గెలిచిందా లేదా.. ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

**కథనం-విశ్లేషణ:** ఇండియాలో యువతకు అత్యంత ఇష్టమైన రెండు విషయాలు.. సినిమా-క్రికెట్. అందుకే క్రికెట్ నేపథ్యంలో తరచుగా సినిమాలు తెరకెక్కుతుంటాయి. ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఈ కథలను తెరకెక్కిస్తే అద్భుత ఫలితం రాబట్టవచ్చని 'లగాన్' లాంటి సినిమాలు రుజువు చేశాయి. ఐతే వేరే కథాంశాల్లో లాజిక్స్ అటు ఇటుగా ఉన్నా పెద్దగా పట్టించుకోరు కానీ.. క్రికెట్ సంబంధిత కథల్లో మాత్రం అన్నీ పక్కాగా ఉండాలి. ఏ చిన్న తప్పు చోటు చేసుకున్నా.. లాజికల్ గా అనిపించకపోయినా.. ప్రేక్షకులు డిస్కనెక్ట్ అయిపోతారు. 'టెస్ట్' సినిమాలో అదే జరిగింది. 'తమిళ్ పడం'.. 'గురు' సహా పలు చిత్రాలతో నిర్మాతగా అభిరుచిని చాటిన శశికాంత్ దర్శకుడిగా మారుతూ క్రికెట్ నేపథ్యంలో రాసుకున్న కథలో బేసిక్ విషయాలే తేడా కొట్టేశాయి. సినిమాలో మ్యాచ్ ఫిక్సింగ్ నేపథ్యంలో సాగే అత్యంత కీలకమైన సన్నివేశాలే తుస్సుమనిపించడంతో ఈ కథతో ప్రేక్షకులు కనెక్ట్ కావడం కష్టమవుతుంది. కేవలం లీడ్ యాక్టర్ల పెర్ఫామెన్స్ వల్ల 'టెస్ట్' కొంత ఎంగేజ్ చేయగలిగినా.. కథాకథనాల్లో బిగి లేకపోవడం.. లాజిక్స్ మిస్సయిపోవడంతో ప్రేక్షకుల సహనానికి ఇది ఒక 'టెస్ట్'గానే నిలుస్తుంది. భారత క్రికెట్ జట్టులో మ్యాచ్ ఫిక్సింగ్ ఊసు వినిపించి పాతికేళ్లు దాటిపోయింది. ఇక పాకిస్థాన్ తో మన జట్టు టెస్టు మ్యాచ్ ఆడి కూడా 20 ఏళ్లు కావస్తోంది. అలాంటిది చెన్నైలో ప్రస్తుత కాలంలో ఈ రెండు జట్ల మధ్య టెస్టు మ్యాచ్ జరుగుతుంటే.. జట్టులో నంబర్ వన్ ఆటగాడిగా పేరున్న క్రికెటర్ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడినట్లుగా చూపించారిందులో. ఇంటర్నేషనల్ మ్యాచ్ జరుగుతున్న రోజుల్లో ఏ ఆటగాడూ ఇంటికి వెళ్లే అవకాశమే ఉండదు. కానీ ఇందులో మాత్రం క్రికెటరైన హీరో తండ్రి అనారోగ్యం పేరు చెప్పి ఇంటి నుంచే మ్యాచ్‌కు వస్తుంటాడు. వెళ్తుంటాడు. అన్నింటికీ మించి సిల్లీ విషయం ఏంటంటే.. మ్యాచ్ మొదలవుతున్నపుడు.. బ్రేక్ టైంలో సెల్ ఫోన్లో మాట్లాడేస్తుంటాడు.. అది కూడా బెట్టింగ్ మాఫియాతో. అంత పేరుమోసిన క్రికెటర్ కొడుకుని చాలా సింపుల్ గా కిడ్నాప్ చేసేసి తనను బ్లాక్ మెయిల్ చేసి ఫిక్సింగ్ చేయిస్తారు. హీరోతో బెట్టింగ్ మాఫియా మాట్లాడుతున్నట్లు పోలీసులు కనిపెట్టి కూడా ఫిక్సింగ్ గురించి మాత్రం ఏమీ ఆరా తీయరు. హీరో తన పాటికి తాను యథేచ్ఛగా ఫిక్సింగ్ చేసేస్తూ ఉంటాడు. చివర్లో మాత్రం అడ్డం తిరిగి ఇండియాను గెలిపించేస్తాడు. ఇంత సిల్లీగా సీన్లు రాసి.. తీసి.. క్రికెట్ లవర్స్ ను మెప్పించడం ఎలా సాధ్యం? ఇండియా-పాకిస్థాన్ టెస్టు మ్యాచ్.. అందులో ఫిక్సింగ్.. మరోవైపు కిడ్నాప్.. వీటి చుట్టూ ఉద్వేగభరితంగా.. ఉత్కంఠ రేకెత్తించేలా కథనాన్ని నడిపించాలనుకుంటే ఓ 20 ఏళ్లు వెనక్కి వెళ్లి అప్పటి నేపథ్యంలో కథ రాసుకోవాల్సింది. ఆ కాలానికి అనుగుణంగా సన్నివేశాలను తీర్చిదిద్దుకోవాల్సింది. కానీ సాంకేతికత ఎంతో అభివృద్ధి చెందిన కాలంలో ఏమాత్రం లాజిక్ లేని విధంగా పైపైన కథాకథనాలను తీర్చిదిద్దుకోవడంతో 'టెస్ట్' నిస్సారంగా తయారైంది. ఓవైపు ఫాంతో తంటాలు పడుతున్న సీనియర్ క్రికెటర్ గా సిద్ధు.. ఇంకోవైపు నీటి నుంచి పెట్రోల్ తయారు చేసే ప్రాజెక్టుతో తనేంటో నిరూపించుకోవాలని చూసే మాధవన్ క్యారెక్టర్.. మరోవైపు ఐవీఎఫ్ ద్వారా బిడ్డను కనాలని ప్రయత్నిస్తున్న నయనతార.. ఇలా మూడు ముఖ్య పాత్రల నేపథ్యం ఆసక్తికరంగానే అనిపిస్తుంది. కానీ ఈ పాత్రల చుట్టూ స్ట్రాంగ్ ఎమోషన్ క్రియేట్ చేయడంలో దర్శకుడు విఫలమయ్యాడు. దీనికి తోడు ముందే చెప్పుకున్నట్లు లాజిక్ లేని సీన్లు సినిమాను ఏ దశలోనూ సీరియస్ గా తీసుకోలేని పరిస్థితి కల్పించాయి. కిడ్నాప్ వ్యవహారం.. ఫిక్సింగ్ సీన్లు అయితే పూర్తిగా తేలిపోయాయి. మాధవన్-నయనతార బాగా పెర్ఫామ్ చేయడం వల్ల ఇద్దరి మధ్య వచ్చే కొన్ని ఎమోషనల్ సీన్లు ఆకట్టుకుంటాయి. సిద్ధు చివర్లో కొంచెం ఇంపాక్ట్ వేయగలిగాడు. అంతకుమించి సినిమాలో ఇంప్రెస్ చేసే విషయాలేమీ లేవు. క్రికెట్ మీద సినిమా తీస్తూ ఆటకు సంబంధించిన ముఖ్యమైన విషయాల మీద కూడా అవగాహన లేనట్లు సన్నివేశాలు తీస్తే వాటిని ఎంజాయ్ చేయడం కష్టం. రెండు గంటలకు కాస్త ఎక్కువ నిడివే ఉన్నప్పటికీ.. ఓ పెద్ద సినిమా చూసిన ఫీలింగ్ కలుగుతుందంటే.. అందుకు నత్తనడకన సాగే సన్నివేశాలే కారణం. నేరుగా ఓటీటీలో రిలీజైంది కాబట్టి ఫాస్ట్ ఫార్వర్డ్ లో చూసుకునే ఆప్షన్ ఉండడం ఒక్కటే ఇందులో పాజిటివ్ విషయం.

నటీనటులు: కెరీర్ ఆరంభంలో లవర్ బాయ్-చాక్లెట్ బాయ్ అనిపించుకున్న మాధవన్.. ఆ తర్వాత రఫ్ క్యారెక్టర్లలోనూ అద్భుతంగా నటించి మెప్పించాడు. 'టెస్ట్'లోనూ ఆయన నటనలో వైవిధ్యం చూడొచ్చు. గ్రే షేడ్స్ ఉన్న పాత్రలో మాధవన్ అదరగొట్టాడు. తన పాత్రలో మార్పు మొదలయ్యాక ప్రతి సీన్లోనూ మెప్పించాడు. చివరి 20 నిమిషాల్లో మాధవన్ నటన మరో స్థాయికి చేరుకుంటుంది. నయనతార పెర్ఫామెన్స్ క్కూడా సూపరే. కథ సీరియస్ రూట్ తీసుకున్నాక ఆమె ప్రతి సన్నివేశంలోనూ తన ప్రత్యేకతను చాటుకుంది. కొన్ని సీన్లలో మాధవన్ తో పోటీ పడి నటించింది. ఈ సినిమా చూస్తే మాధవన్-నయన్ కాంబినేషన్లో సీన్ల కోసమే చూడాలి. సిద్ధు పాత్ర.. తన నటన చాలా వరకు సాధారణంగానే సాగిపోతాయి. ఐతే చివరి అరగంటలో మాత్రం అతను ప్రభావం చూపించాడు. మీరా జాస్మిన్ గురించి చెప్పడానికేమీ లేదు. తెలుగు నటుడు వినయ్ వర్మ.. కాళి వెంకట్.. ఆడుగళం మురుగదాస్.. వీళ్లంతా తమ పాత్రల పరిధిలో బాగానే చేశారు.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com